ఆగష్టు - 2026

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | కె.ఇ. రాజేంద్ర | 02 |
| జప్పత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 05 |
| ఎంజాయ్ యువర్‌సెల్ఫ్ | కె.ఇ. రాజేంద్ర | 07 |
| సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 08 |
| నేను ప్రేమించు... | సాక్ష్యము | 9 |
| తెలివిలేదు, యోచింపరు | హన్నాకృప డెస్క్ | 11 |
| కొడవటికంటి ప్రస్థానం | హన్నాకృప డెస్క్ | 12 |
| బైబిల్ ప్రాముఖ్యత | హన్నాకృప డెస్క్ | 14 |
| మదర్ తెరీసా | వై. ప్రసాద్‌రావు | 15 |
| తల్లిదండ్రులారా! | కె.ఇ. రాజేంద్ర | 17 |
| నా కుటుంబము | స్త్రీల కొరకు | 20 |
| రక్షణ | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ పదవినోదం-20 | | 24 |



**సంపాదకులు :**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**

B.A.,B.L.,



**చందా వివరాలు :**

**సంవత్సర చందా రూ. 350/-**

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లాపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9440217726



**బ్యాంకు అకౌంటు వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**

A/c No.: **10957294340**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890



**HANNA KRUPA**

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 23** **సంచిక : 08**

THE NATIONAL CHURCH OF INDIA 1958

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

| సీరియల్ నంబరు | |
|---|---|

సంపాదకీయం....

# దేవుడు నిన్ను పరీక్షిస్తాడు

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

"నీవు ఆయన ఆజ్ఞలు గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములో నున్నది తెలుసుకొనుటకు..." (ద్వితీయో.8:2). పరీక్షలనగానే మనకి స్కూలు లేదా కాలేజీ గుర్తుకొస్తుంది. స్కూలు, కాలేజీలో చదువుతున్న వారికి పరీక్షలు వస్తున్నాయంటే భయం మొదలవుతుంటుంది. ఇష్టమున్నా లేకున్నా తప్పని సరిగా పరీక్షలు రాయాల్సిందే. లేదంటే పై తరగతికి వెళ్ళడానికి ఉండదు. పరీక్షలు రాసినతర్వాత చాలా ఉపశమనం కలుగుతుంది. మంచి మార్కులతో పాసైతే ఆనందానికి హద్దే ఉండదు. ఇదంతా చదువుకు సంబంధించినది. అయితే దేవుడు కూడా తన బిడ్డలను పరీక్షిస్తాడు. పరీక్షించడం ద్వారా మన విశ్వాస పరిమాణమెంతో మనకి తెలిసేలా చేస్తాడు. పరీక్షలనేవి మనలోని ఆత్మవిశ్వాసాన్ని వృద్ధి చేస్తాయి. మన సామర్థ్యాన్ని మనం తెలుసుకొనేలాచేసేవే పరీక్షలు. అంతేకాక పరీక్షలనేవి మనకి పదోన్నతి కలిగిస్తాయి. సర్వము ఎరిగిన దేవుడుమనం ఎలాంటి వారమో తెలుసుకోడానికి పరీక్షలు పెట్టాల్సిన అవసరం లేదు. యోబు సామర్థ్యంఏంటో దేవునికి తెలియకనే పరీక్ష పెట్టాడా? పరీక్ష పెట్టడం ద్వారా యోబు గొప్పతనంఏంటో మనుష్యులందరూ గుర్తించేలా చేశాడు దేవుడు. అంతేకాక యోబు విశ్వాసం కూడా రెట్టింపయ్యింది. తనకు ఒక్కడైయున్న తన కుమారుడైన ఇస్సాకుని బలిగా అర్పించమని అడగటం ద్వారా దేవుడు అబ్రాహామును పరీక్షించాడు. పరీక్షింపబడటం ద్వారానే అబ్రాహామువిశ్వాసులకు తండ్రి కాగలిగాడు. ఒకవేళ మనం గొప్ప విశ్వాసులం, భక్తిపరులం, దేవున్ని విపరీతంగా ప్రేమిస్తున్నామని మనకు ఎంతో గొప్ప నమ్మకం ఉండొచ్చు. అయితే మనం పరీక్షింపబడే వరకు మన నమ్మకానికి, విశ్వాసానికి విలువలేదు. పరీక్షింపబడటం ద్వారానే మనం దేవున్ని ప్రేమిస్తున్నామో లేదో తెలుస్తుంది. నిర్గమ.15:25,16:4,20:20, ద్వితీయో. 13:3లో చూచినట్లయితే అరణ్యప్రయాణంలో ఇశ్రాయేలీయులను దేవుడు ఎన్నోసార్లు పరీక్షించినట్లు చూడగలం. దేవుడు ప్రతి ఒక్కరినీ పరీక్షిస్తాడు. దేవున్ని ప్రేమించే వారికి వచ్చే కష్టాలు,బాధలు, ఉపద్రవాలు ఏవైనా సరే, అవి వారికి పరీక్షలు గానే భావించాలి. "వారు బహు శ్రమ వలన పరీక్షింపబడగా, అత్యధికముగా సంతోషించిరి" (2కొరింథీ.8:2). మానసిక సిద్ధపాటు కలిగిన వారు దేవుడు పెట్టే పరీక్షలని గుర్తించడమే కాకుండా, వాటిని తేలిగ్గా ఎదుర్కోగలరు.దేవుడు మనకు కఠినమైన పరీక్షలు పెట్టడు. మన సామర్థ్యాన్నిబట్టి పరీక్షలను ఎదుర్కొనే శక్తినికూడా దేవుడే ఇస్తాడు. చాలా సందర్భాల్లో దేవుడు మనకు పెట్టే పరీక్షలని మనం గుర్తించలేక దేవుడు మనల్ని శిక్షించాడని భావించి దేవున్ని తిట్టుకుంటుంటాము. మనం దేవున్ని ఎంతగా ప్రేమిస్తామో అంతగా పరీక్షలని తట్టుకోగలము. మనం పరీక్షింపబడ్డామంటే దేవుని దృష్టిలో మనం ఉన్నామని అర్థం. "దేవా నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుమునన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము" అని కీర్తనలు 139:23లో పరీక్షింపబడటానికి దావీదు తనను తాను సిద్ధపరచుకున్నాడు. మనం పరీక్షింపబడి, అందులో గెలవగలిగితేనే మనకి పరలోక రాజ్యములో చోటు ఉంటుంది. అందుకే మనం పరీక్షింపబడాలని కోరుకోవాలి. నీవు దేవున్ని ప్రేమిస్తున్నట్లయితే దేవుడు నీకు పెట్టబోయే పరీక్షలను ఎదుర్కొనుటకు నీవు సిద్ధంగా ఉండాలి. పరీక్షలను విశ్వాసముతో ఎదుర్కొనే శక్తిని దేవుడు నీకు దయచేయును గాక!

**-కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర, ఎడిటర్**

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**

**A/c No. 1095729434 0**

సీరియల్

# జప్నత్పనేహు



**(యోసేపు జీవిత చరిత్ర)**

– కొడవటికంటి

తర్వాత యోసేపు 'రూబేనన్నా' అని పిలిచి కౌగిలించుకొని ముద్దు పెట్టుకున్నాడు. అలానే యూదాని.... సహోదరులందరిని కౌగిలించుకున్నాడు.

తర్వాత అక్షాపుతో కలసి అందరూ ఇంట్లోకెళ్ళారు. అక్షాపు అందరికి దుస్తులు తెప్పించి ఇచ్చాడు. యోసేపు భోజనానికి వెళ్ళబోతున్న సమయంలో వచ్చిన వియాన్‌ను చూసి బయటకు వచ్చాడు యోసేపు. "ఫరో మనుష్యులు వచ్చారు" అన్నాడు వియాన్.

యోసేపు వియాన్‌తో కలిసి బయటకు వచ్చాడు. ఫరో దగ్గర ఉండే సేవకులు యోసేపుకు బాగా తెలుసు. వారు నేలమట్టుకు వంగి నమస్కారం చేసారు. ఫరో రమ్మంటున్నారు అని చెప్పలేదు. వారు అలా చెప్పటం అమర్యాద. వారు వస్తేనే ఫరో రమ్మన్న కబురు. యోసేపు వారిని వెళ్ళమని చెప్పగా వారు వెళ్ళిపోయారు.

ఫరో విశ్రాంతి మందిరపు పై అంతస్తు నుండి చూస్తే యోసేపు మందిరం కనబడుతుంది.

"మీరు మీ అన్నలతో కలవటం చూసినట్లుగా ఉంది" అన్నాడు వియాన్.

ఇంతవరకు యోసేపు కథ పూర్తిగా తెలియనివారు ఎక్కువ. కొద్దిగా తెలిసిన దానికి అనేక చిలువలు తగిలించి చెప్పుకున్నారు. కాని తన సహోదరుల రాక ద్వారా రాజప్రాంగణమంతా యోసేపు యొక్క యధార్ధగాథ తెలిసిపోయింది. దానివలన ప్రజలకు జప్నత్పనేహు మీద ప్రేమ కలిగిందే కాని తగ్గలేదు.

జప్నత్పనేహు యొక్క తండ్రి కనానులో ఒక రాజ వంశానికి చెందిన వాడని, కుటుంబ కలహాల వలన యోసేపు ఐగుప్తులో తల దాచుకోవలసి వచ్చిందని తెలిసినప్పుడు ఫరో మరి ఎక్కువగా సంతోషించాడు. తను ఒక అనాథ, బానిస, చెరసాలలోని వానికి రాజరికం, పరిపాలన అప్పచెప్పాననేవారి నోరు మూయించి నట్లయింది. ఫరో ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వెంటనే జప్నత్పకు కబురు చేసాడు.

జప్నత్ప, ఫరో సముఖమునకు రాగానే ఫరో సాదరంగా ఆహ్వానించి, రెండు చేతులు పట్టుకుని తన ఆసనం ప్రక్కనే ఉన్న ఆసనం మీద కూర్చుండబెట్టాడు.

కరువు మొదలైన రెండు సంవత్సరాలలో జప్నత్ప ఫరోను కలిసింది రెండుసార్లు మాత్రమే. ఫరోను చూసి నప్పుడు ఆయన సంతోషంగా ఉండటం చూచి జప్నత్ప చాలా సంతోషించాడు.

"మీరు పన్నెండుమంది అన్నదమ్ములై ఉండటం మీ తండ్రికి ఎంత ఆశీర్వాదకరం" అని మరలా వెంటనే "చిన్న చిన్న కలతలు అన్నీచోట్ల వస్తుంటాయి. కాని అందరికి ఇంత మంది సంతానము, ఆశీర్వదించబడటం యుండదు కదా! అదీకాక అందరూ తండ్రి దగ్గరే ఉండటం. అది దైవ దీవెనగానీ మానవ ప్రయత్నం కాదు" అన్నాడు. జప్నత్ప ఏమి మాట్లాడలేదు.

"నీవు నీ సహోదరులను చూచి ఇట్లనుము. మీరీలాగు చేయుడి, మీ పశువుల మీద బరువులు కట్టి కనాను దేశమునకు వెళ్ళి, మీ తండ్రిని, మీ యింటి వారిని, వెంటబెట్టుకుని నాయొద్దకు రండి, ఐగుప్తు దేశమందలి మంచి వస్తువులను మీకిచ్చెదను. ఈ దేశము యొక్క సారమును మీరు అనుభవించెదరు" అని, కొంచెం ఆలోచించి... "జప్నత్ప!" అన్నాడు. కొంచెం ముందుకొచ్చి "నీకు అర్థం అయింది గదా!" అన్నాడు. జప్నత్ప నవ్వుతూ తలూపాడు. తన సొంత తమ్ముళ్ళు, దూరం నుండి వచ్చినట్లుగా ఉప్పొంగిపోయాడు ఫరో.

"నీకు సర్వస్వతంత్రం ఉంది గదా!" అన్నాడు జప్నత్పతో.

"మీ పిల్లల కొరకును, మీ భార్యల కొరకును ఐగుప్తులో నుండి బండ్లను తీసికొని పోయి, మీ తండ్రిని వెంటబెట్టుకొని రండి. ఐగుప్తు దేశమంతటిలోనున్న మంచి వస్తువులు మీవే అగునని చెప్పండి" అన్నాడు ఫరో. తర్వాత జప్నత్పనేహు భుజము మీద చేయివేసి, "వారి సామాగ్రిని లక్ష్యపెట్టవద్దని చెప్పండి" అన్నాడు. తర్వాత జప్నత్ప, ఫరో అనేక విషయాలు మాట్లాడుతూనే అల్పాహారం తీసుకున్నారు. జప్నత్పకు పొద్దుట నుండి ఆకలి వెయ్యలేదు. దేవుడు ఇంత తొందరగా తన జీవితంలో ఒక క్రొత్త అధ్యాయం ప్రారంభిస్తాడని అనుకోలేదు. ఫరో త్రాగే పానీయం హెబ్రోను నుండి వస్తుం దని విన్నాడు. తాను ఎప్పుడు మద్యం తన ఇంట్లో ఉంచలేదు. ద్రాక్షారసం ఆసెనతు దగ్గర మాత్రం ఉంటుంది. ఆమె చేతితో ఇస్తేనే తను సేవించేవాడు. ఫరో వద్ద పానీయం తీసుకొని సెలవు తీసుకున్నాడు. తన ఐగుప్తు జీవితంలో ఈరోజువంటి దివ్యమైన రోజు ఇంకొకటి రాదేమో! అని అనిపించింది. తనకంటే కూడా ఫరో, ఫరో సేవకులు కూడా ఈ సంఘటనలో చాలా సంతోషించినట్లుగా కనబడుతున్నారు.

అక్షాపుతో తన అన్నలకు ఒక్కొక్కరికి రెండేసి జతల దుస్తులు, తన తమ్మునికి మూడు వందల తులముల వెండి, ఐదు జతల దుస్తులు కొని తెమ్మన్నాడు. అంతేకాక తన తండ్రి నిమిత్తం ఐగుప్తులోనున్న మంచి వస్తువులతో పది గాడిదలు మోయునంత సామాను సిద్ధం చేయమన్నాడు.

తన తండ్రి ఇక్కడకు వచ్చే వరకు ఆయనకు కావలసిన ఆహారము, అనేకమైన తినుబండారములు, ధాన్యము మోయుటకు పది ఆడు గాడిదలు సిద్ధం చేయ మన్నాడు.

స్త్రీల కొరకు, పిల్లల కొరకు బండ్లు సిద్ధము చేయించాడు వియాన్. అవి ఫరో యొక్క ముఖ్య సేవకుల కొరకు ప్రత్యేకంగా, విలాసవంతంగా తయారు చేయబడినవే.

వారు కనాను బయలుదేరేటప్పుడు, జప్నత్ప వారిని సాగనంపుతూ "తను ఈరోజు ఐగుప్తులో ఈ స్థితిలో ఉండు టకు, వారు తనని అమ్మినందు వలన కాదు కాని, దేవుని ఏర్పాటు వలననే. కనుక ఇరవై రెండు సంవత్సరాల క్రితం తనను అమ్మినందుకు ఒకరిమీద ఒకరు నిందలు వేసుకుని మార్గమందు కలహపడకుడి" అని చెప్పాడు యోసేపు.

ఒకదాని వెంట ఒకటిగా ఎదురవుతున్న ఆశీర్వాదాల వలన జప్నత్ప స్థిమితంగా ఉండలేక పోతున్నాడు. ఇప్పుడు తను చేయవలసింది చాలా ఉంది. గోషెనులో తన తండ్రి కొరకు వసతి ఏర్పాటు చెయ్యాలి. తన వారు కనాను నుండి రావడానికి, దాదాపు ఒక నెల రోజులు పట్టవచ్చును. ఈ లోపల తన తండ్రి కొరకు భవంతి నిర్మించుటకు థేమానుకు కబురు చేసాడు.

థేమాను వచ్చిన తర్వాత తన తండ్రి అయిన యాకోబు కొరకు మాత్రం భవనము, నైలునది నుండి గోషెనుకు మంచినీటి వసతి కల్పించాలి. ఈ పనులన్నీ ఒక నెల రోజులలో పూర్తి చేయుటకు అవసరమైన పనివారిని, డబ్బు ఇచ్చాడు. **(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపించాలంటే క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

సీరియల్

# నా చిత్తానుసారుడు



(దావీదు జీవిత చరిత్ర)

- కొడవటికంటి

మెఫీబోషెతు కళ్ళ వెంట నీరు కారుతుండగా "చచ్చిన కుక్కవంటివాడనైన నా యెడల నీవు దయచూపుటకు నీ దాసుడనగు నేను ఎంతటివాడను" అన్నాడు.

రాజు సీబాని పిలిచి "సౌలునకును అతని కుటుంబము నకును కలిగిన సొత్తంతటిని నీ యజమానుని కుమారునికి నేను ఇప్పించియున్నాను. కాబట్టి నీవును నీ కుమారులును నీ దాసులును అతని కొరకు ఆ భూమిని సాగుబడి చేసి నీ యజమానుని కుమారునికి భోజనముకై ఆహారము కలుగు నట్లు నీవు దాని పంటను తేవలెను. నీ యజమానుని కుమా రుడైన మెఫీబోషెతు ఎల్లప్పుడు నా బల్ల యొద్దనే భోజనము చేయును" అన్నాడు.

ఐదు సంవత్సరాలు గడచిపోయాయి. ఈ మధ్యకాలంలో ఎటువంటి యుద్ధాలు లేవు. హెబ్రోనులో ఉన్నప్పటివలె యోవాబు బందిపోటునకు పోయి రాజ్యమునకై ధనార్జన చేయవలసిన అవసరం లేకపోయినది.

ఒకానొక రోజున అమ్మోను రాజు నాహాషు మరణించా డన్న వార్త తెలిసింది. దావీదు చాలా విచారించాడు. సౌలు వలన తాను తరుమబడినప్పుడు తన తల్లి దండ్రులను మోయాబు రాజు దగ్గర ఉంచినప్పుడు అమ్మోనీయుడైన నాహాషు తనకు చాలా సహాయం చేసాడు. ఇప్పుడు అతను చనిపోయాడు అతని కుమారుడు రాజ్యమునకు వచ్చాడు. కాబట్టి అతనిని ఓదార్చటానికి పదిమందిని అమ్మోను రాజు యొద్దకు పంపించాడు.

నాలుగు రోజుల తర్వాత సిత్రూ యెరికో నుండి వచ్చాడు. దావీదు సభాస్థలిలో కూర్చునియున్నాడు. అతని వాలకం చూస్తే చాలా అలజడి చెందిన వానివలె వున్నాడు. దావీదుకు దగ్గరగా వచ్చి వంగి నమస్కారము చేసాడు.

"ఎక్కడ నుండి"" అన్నాడు దావీదు.

"యెరికో వద్ద నుండి. నాలుగు రోజుల క్రితం మీరు అమ్మోను పంపిన రాయబారులు యెరికోలో నిలిచి యున్నారు. ఆ సంగతి మీకు విన్నవించటానికి నేను త్వరితముగా వచ్చాను" అన్నాడు రొప్పుతూ.

దావీదు లేచి నిలుచున్నాడు. అబీషై కూడా లేచి నిలుచున్నాడు.

"అమ్మోను దేశమును చేరిన రాయబారులను రాజైన హానూను మొదట సంతోషంగా స్వీకరించాడు. కాని కొన్ని గంటలు తన మంత్రులతో యోచించిన తరువాత రాయబా రులను సగము గడ్డము గొరిగించి వారు తొడుగుకొనిన బట్టలను నడిమికి పిరుదుల మట్టుకు కత్తిరించి వారిని వెళ్ళగొట్టారు. వారు ఎంతో సిగ్గునొంది యెరికో వద్ద నిలిచి మమ్ములను మీ యొద్దకు పంపించారు" అన్నాడు.

దావీదు ముఖం కోపంతో కందిపోయింది.

"నీవు యెరికో వెళ్ళి మీ గడ్డములు పెరుగు వరకు యెరికో పట్టణంలో ఆగి అటు తరువాత రండని వారికి చెప్పుము" అని చెప్పాడు.

సిత్రూ ఆ విధంగా వారికి తెలిపెను.

దావీదు కోపంతో సభ చాలించి ఇంటికి వెళ్ళాడు. యోవాబుకు తెలుసు చాలా సంవత్సరముల తరువాత మరలా యుద్ధము జరగబోతుందని.

దావీదు ఇప్పుడు యుద్ధసన్నద్ధుడవుతున్నాడని అమ్మోనీ యులకు తెలుసు. బేత్రెహోబులోను, ఆరాము సోబాలోను ఉన్న ఇరవైవేలమంది సిరియనులను, మయకా రాజు నొద్దనుండి వెయ్యిమందిని కుదుర్చుకొని యుద్ధానికి వచ్చారు.

దావీదు తన సైన్యమంతా ఇచ్చి యోవాబును పంపిం చాడు. యోవాబు అబీషై ప్రక్కప్రక్కన గుఱ్ఱాల మీద కూర్చుని వెళ్ళుచున్నారు. యుద్ధభూమిలోనే యోవాబు సైన్యాధిపతి కాని బయట తన అన్న అబీషైతో సంప్రదించ కుండా ఏ పని చెయ్యడు.

"సైన్యమంతా మనకిచ్చి పంపించాడు ఎందుకు?" అన్నాడు యోవాబు.

"దావీదు రాజుకు అమ్మోనీయుల, మోయాబీయుల బలం తెలుసు. అంతేకాక కూలికి చాలా మంది సిరియనులను వారు తెచ్చుకున్నారు. కనుక యుద్ధారంభంలోనే అట్టహాసం చూపించాలి. సాధారణంగా కూలికి వచ్చే సైనికులు కూలికంటె దోపుడు సొమ్ము మీద ఆశతో వస్తారు. యుద్ధారంభంలో గెలుస్తాము, దోపుడు సొమ్ము దొరుకుతుందనే ఆశ ఉంటే నిలబడతారు, లేకుంటే పారిపోతారు" అన్నాడు.

అమ్మోను పట్టణం రాగానే సైన్యమంతా కోటలోనే ఉన్నట్లు చూసి కోటకు ముట్టడి వేశారు. కాని కొద్ది గంటలలోనే వారి వెనుక భాగంలో సిరియనులు ఉన్నట్లు గమనించి రెండు సైన్యముల మధ్యలో ఉన్నట్లుగా గ్రహించారు.

యోవాబు అబీషై దగ్గరకు వచ్చి "సైన్యమును రెండు భాగాలుగా చేసి నేను సిరియనుల మీదకు వెళ్తాను, అమ్మోనీయులను నీవు ఎదుర్కొనుము. సిరియనుల బలము నాకు మించితే నీవు నన్ను ఆదుకోవాలి. అమ్మోనీయుల బలము నిన్ను మించితే నేను నిన్ను ఆదుకుంటాను. ధైర్యము తెచ్చుకొనుము. మన జనములను మన దేవుని పట్టణములను తలంచుకొని ధైర్యము తెచ్చుకొందము. తన దృష్టికి ఏది అనుకూలమో యెహోవా దానిని చేయును గాక" అని అరిచి, గుఱ్ఱమును కోట వెంబడి నడిపించాడు.

యోవాబు ఒక్కసారిగా సైన్యంతో సిరియనుల మీద దాడిచేయడంతో పది నిమిషములలో సిరియనులు వెనుకకు తగ్గారు. తర్వాత పారిపోవటం ప్రారంభించారు. పారిపోతున్న సిరియనులను చూచి అమ్మోనీయుల సైన్యము కూడా యుద్ధము ఆపి కోటలోనికి వెళ్ళిపోయారు.

తరువాత జరిగే పరిణామం ఎట్లుంటుందో చూడాలని అక్కడే దేరాలు వేసి, ఇశ్రాయేలు సైన్యము విశ్రాంతి తీసుకుంటుంది. దావీదుకు ఎప్పటికప్పుడు యుద్ధ సమాచారం అందుతూనే వున్నది.

రెండవ రోజు సిత్రూ వచ్చి హదదెజెరు తన సైన్యాధిపతియైన షోబకు గొప్ప సైన్యముతో బయలుదేరాడని చెప్పాడు. వెంటనే దావీదు లేచి యుద్ధానికి సిద్ధపడ్డాడు. యుద్ధంలో సిరియనులు ఓడిపోయి హతులైనందున దొరికిన దోపుకంటే హదదెజెరు, శత్రువైన దమస్కు రాజైన తోహు తన కుమారుడైన హదోరాముతో విస్తారమైన బహుమతులు ఇచ్చి పంపించాడు.

మూడు సంవత్సరములు గడిచిన తర్వాత యోవాబు దావీదు రాజు సెలవు పొంది అమ్మోనీయుల మీదకు దండెత్తి వెళ్ళాడు. దావీదు పట్టణంలోనే నిలిచిపోయాడు.

వసంతకాలం వస్తే చాలా విసుకుగా ఉంటుంది. నాలుగు రోజులకోసారి సభ జరుగుతుంది. సభ జరిగినా సైన్యాధిపతులు, ముఖ్యులైన వారందరూ వుండరు. అందువలన పగలు రాత్రి పనిలేకుండా పండుకొని నిద్రపోవాలని అనిపిస్తుంది. యుద్ధమునకు వెళ్దామంటే, దావీదు మహారాజే యుద్ధానికి రావలసి వచ్చింది అని సైన్యాధిపతులు ముఖం చిన్నబుచ్చుకుంటారు. యుద్ధమంతా పూర్తి అయిన తర్వాత అప్పుడు రాజుగా తాను వెళ్ళి ఆ రాజు కిరీటము ధరించాలి. మయకా ఇంటి వద్ద నుండి ఉదయమే అబీగయీలు ఇంటి వద్దకు వచ్చాడు. మధ్యాహ్నం భోజనమైన తర్వాత మిద్దె మీదకు వెళ్ళి గదిలో నుండి దుర్భిణి బయటకు తెప్పించి బేత్లెహేము ప్రక్కనున్న లోయలు అవీ కొంచెంసేపు చూసి విసుగు వచ్చి దుర్భిణి అక్కడనే వదలి లోనికి వచ్చి శయన మందిరంలో ప్రవేశించాడు. చల్లని వాతావరణంలో మంచి నిద్రపట్టింది.

సూర్యుడు పశ్చిమాన పవళించ సన్నద్ధుడవుతుంటే దావీదు నిద్రనుండి మేల్కొన్నాడు. మధ్యాహ్నం తీసుకొనిన ద్రాక్షరసం ఒక మోతాదు హెచ్చుగా అనిపించింది. పనివానికి సంకేతమిచ్చాడు. ఒక పాత్రతో ద్రాక్షారసం తెచ్చాడు. అది త్రాగిన తర్వాత శరీరం తేలికగా అనిపించింది.

గదిలో నుండి బయటకు వస్తే కుంకుమపువ్వు విశ్వమంతా రాశి బోసినంత ఆహ్లాదకరంగా ఉన్నది.

సిత్రూ వచ్చాడు.


ఆరు బయటకి వస్తే దుర్భిణి బయటనే వుంది.

"సిత్రూ అది లోపల పెట్టలేదేం?" అన్నాడు దావీదు.

**(సశేషం)**



# 'ఎంజాయ్ యువర్‌సెల్ఫ్'



'ఎంజాయ్, ఎంజాయ్, ఎంజాయ్' అంటూ లోకమంతా ఎంజాయ్‌మెంట్‌లో మునిగి తేలుతుంది. 'అనుభవించు రాజా' అనేది ప్రతిఒక్కరి నినాదమైపోయింది. ఒక్కొక్కరు ఒక్కోరకంగా ఎంజాయ్ చేస్తుంటారు. కొంతమందికి తినడం, త్రాగడమే ఎంజాయ్‌మెంట్, కొంతమందికి అమ్మాయిలతో/ అబ్బాయిలతో తిరగటం ఎంజాయ్‌మెంట్, కొంతమందికి డ్రగ్స్ తీసుకోవడం ఎంజాయ్‌మెంట్. ఇలా ఎవరికి ఇష్టమైన రీతిలో వారు ఎంజాయ్ చెయ్యడమే జీవితమనుకుంటుంటారు. బయటకు వెళ్తే ఎంజాయ్ చెయ్యడానికి కావలసిన సరంజామాలైన హోటల్స్, సినిమా థియేటర్స్, మాల్స్, క్లబ్బులు, పబ్బులు, పార్కులు ఒక్కటేంటి డబ్బుండాలే కానీ ప్రపంచాన్నే మరిపించేవన్నీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాయి. జీవితంలో అనుభవించడానికి ఇంతకుమించి ఇంకేమి లేవన్నట్లు, అనుభవించడమే జీవిత పరమార్థమన్నట్లు ప్రతిఒక్కరి జీవితం సాగిపోతుంది. సరే, డబ్బున్నోళ్ళంటే ఇవన్నీ అనుభవిస్తారు, మరి డబ్బులేనోళ్ళ సంగతేంటంటారా? వాళ్ళూ తక్కువ తినలేదులేండి, తినడం, త్రాగడం, టి.వి. చూడటం, రోజంతా సొల్లు కబుర్లు చెప్పుకోవడం ఈ రకంగా ఎంజాయ్ చేస్తుంటారు. సరే, జీవితాన్ని ఇంతగా ఎంజాయ్ చేస్తున్నారు కదా, ఏం సాధిస్తున్నారు? ఏం ఒరగబెడుతున్నారు? వారి ఎంజాయ్‌మెంట్‌లో చివరకు మిగిలేది ఏడుపులు, పెడబొబ్బలే. దేవుడిచ్చిన జీవితాన్ని దేవునికోసం కాకుండా తమ ఎంజాయ్‌మెంట్ కోసం ఉపయోగించేవారి అంతం నరకప్రాయంగా ఉంటుంది. 'యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరిక చొప్పునను నీ దృష్టి యొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము; అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుము' (ప్రసంగి 11:9). నీ ఇష్టమొచ్చినట్లు నువ్వు ఎంజాయ్‌చెయ్యి, అయితే దాని ఫలితం నువ్వు అనుభవించాల్సి వస్తుందని యూత్‌ని దేవుడు హెచ్చరిస్తున్నాడు. ఈ లోకంలో ఉన్నవాటిని అనుభవించాలనుకొనేవాళ్ళు దానితో పాటు ఈ లోకసంబంధంగా వచ్చే కష్టాలను, బాధలను కూడా అనుభవించాల్సి ఉంటుంది. ఈ లోకములో మనం పోరాడాల్సింది ఈ ఎంజాయ్‌మెంట్‌తోనే. ఎందుకంటే మన శరీరం ఈ లోక సుఖాలనే కోరుకుంటుంది. 'లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రి వలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే' (1యోహాను 2:16) శరీరం కోరుకొనే ఎంజాయ్‌మెంట్ ప్రకారం ఈ లోకంలో సుఖమైన జీవితం జీవిస్తే నరకానికి పోవడం ఖాయం. ధనవంతుడు ఈ లోకంలో తనకిష్టమైనట్లు సుఖము అనుభవించడం వలన నరకంలో యాతనపడినట్లు (లూకా 16:25) చూడగలం. 'సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుము' అని తన ప్రాణముతో చెప్పుకొనిన వ్యక్తిని దేవుడు 'వెఱ్ఱివాడా' అని పిలుస్తున్నాడు. అంతేకాక 'నీ ప్రాణము జాగ్రత్త' అని హెచ్చరించాడు (లూకా 12:19,20). మనము కూడా మన ప్రాణముతో 'ఎంజాయ్ యువర్‌సెల్ఫ్' అని చెప్పుకుంటూ తినడానికి, త్రాగడానికి, సుఖించడానికి హోటల్స్, సినిమా థియేటర్స్, మాల్స్, క్లబ్బులు, పబ్బులు, పార్కులకి తిరగడమే ధ్యేయంగా జీవిస్తే మనకి మనమే వెఱ్ఱివాళ్ళమని నిరూపించుకుంటున్నట్లే. ప్రాణాలను ఫణంగా పెట్టి దేవుడు మనకిచ్చిన ఈ శరీరాన్ని చెడ్డపనులు చేయడానికి ఉపయోగిస్తే మనం చేసే ప్రతి పనికి కలిగే ప్రతిఫలం మనమే అనుభవించాల్సి వస్తుందని గుర్తుపెట్టుకుంటే చాలు.

**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

# సృష్టికర్త

దేవుడు నాలుగవ దినమున ఆకాశమందు జ్యోతులను (సూర్య చంద్ర నక్షత్రములను) చేసెను. రాత్రిని ఏలుటకు దేవుడు ఆకాశ విశాలమందుంచిన వాటిలో నక్షత్రాలు ఒకటి. నక్షత్రాల పుట్టుక , పరిమాణాలను గురించిన కొన్ని ఆసక్తికరమైన అంశాలను తెలుసుకుందాం!

రాత్రిపూట ఆకాశంలో మినుకుమినుకుమనే నక్షత్రాలను చూసి స్వాంతన పొందని వారుండరు అనడం అతిశయోక్తికాదేమో. మనకు రాత్రి పూట కనిపించే తారలే కాక మనం నిత్యం చూచే, సూర్యుడు కూడా నక్షత్రమే.

అంతరిక్షంలోని రకరకాల వాయువులు దుమ్ము కలిసి ఒక పదార్ధంలా ఏర్పడి దానికున్న ఆకర్షణ శక్తితో అణువుల లోని కేంద్ర సంలీన చర్యద్వారా ఒక శక్తివంతమైన నక్షత్రంగా ఏర్పడి కాంతిని వెదజల్లుతుంది.

ఆ తరువాత నక్షత్రంలోని శక్తి విస్ఫోటనం చెంది నక్షత్రం నాశనమౌతుంది లేదా చనిపోతుందని చెప్పవచ్చు. ఈ నక్షత్ర విస్ఫోటనం వెలువడే దుమ్ము రకరకాల వాయువుల కలయికతో మరొ కొత్త నక్షత్రం లేదా ఆస్ట్రాయిడ్‌వంటి పదార్థాలు ఏర్పడతాయి. ఇదొక నిరంతర వలయం. నక్షత్రాలు రకరకాల రంగులను వెదజల్లుతుండటమే కాక రకరకాల పరిమాణాలలో ఉంటాయి. నీలం రంగులో ఉండే నక్షత్రాలు అత్యంత వేడిగాను, ఎరుపు రంగులోని నక్షత్రాలు అతి తక్కువ ఉష్ణోగ్రతను కలిగి ఉంటాయి. అలాగే ఆకారంలో పెద్దగా ఉన్న నక్షత్రాలు తక్కువ జీవితకాలాన్ని, పరిమాణంలో చిన్నవైన నక్షత్రాలు ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉంటాయి. మనం ఇప్పుడు చూస్తున్న సూర్యుడు ఇంకొంత కాలానికి అంటే దాదాపు 500 బిలియన్ సంవత్సరాలకు మాయమైపోతాడు.

మన విశ్వంలో ఒక సెప్టెలియన్ నక్షత్రాలు అంటే 10,00,00,00,00,00,00,00,00,00,00,000 (వంద ట్రిలియన్ కోట్ల) నక్షత్రాలున్నాయట. మనకు దగ్గర్లో ఉండి మామూలు కంటితో చూడగలిగే నక్షత్రం అల్ఫా సెంటోరి. ఇది భూమికి 40 వేల కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉంది. నీవు కాంతివేగంతో ప్రయాణించగలిగినట్లయితే చంద్రున్ని చేరటానికి ఒకటిన్నర సెకన్లు మరియు సూర్యున్ని చేరటానికి ఎనిమిదిన్నర నిమిషాల సమయం పడుతుంది. కాని అదే వేగంతో అల్ఫా సెంటోరి చేరుకోవాలంటే తొమ్మిదిన్నర సంవత్సరాలు ప్రయాణం చేయాలి.

నక్షత్ర సముదాయాలు టెలిస్కోపు సహాయంతో కనబడుతున్నాయి. అవి 650 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయి. కొన్ని నక్షత్రాల పరిమాణం గురించి చూద్దాము. ఓరియన్ బెల్టులో ఉండే బెటెల్యూస్ అనే నక్షత్రం యొక్క వ్యాసం 50 కోట్ల కిలోమీటర్లు. ఈ నక్షత్రం కనుక డొల్లగా ఉన్నట్లయితే అందులో భూమి, సూర్యుని చుట్టూ తన మామూలు కక్ష్యలో పరిభ్రమించవచ్చు. ఎందుకంటే భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించే కక్ష్య వ్యాసం కేవలం 30 కి.మీ. మాత్రమే. మన సూర్య కుటుంబం 'పాలపుంత' అనబడే గెలాక్సీ లేక నక్షత్రవీధిలో భాగం. దీనిలో పదివేలకోట్ల నక్షత్రాలుంటాయి. అందులో సూర్యుడు ఒకటి. మరియు పాలపుంత అనేక నక్షత్ర వీధులలో ఒకటి మాత్రమే. విశ్వంలో మనం టెలిస్కోపులో చూడగలిగితే కనీసం పదికోట్ల నక్షత్ర సముదాయాలున్నాయి. వాటికి దూరంగా ఇంకా ఎన్నో ఉన్నాయి.

దేవుడు మానవున్ని తన మిగిలిన సృష్టికంటే ఎక్కువగా ప్రేమించి కాపాడుతున్నాడు. మానవుడు దేవుని కుమారుడుగా ఉండుటకు, దేవునితో సహవాసం కొరకు సృజించబడ్డాడు. దేవునితో సహవాసం కలిగియుండట మన ఉనికికి అర్థాన్ని ఇస్తుంది. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని, మరియు మన గురించి జాగ్రత్త తీసుకుంటున్నాడని గుర్తెరిగి జీవించుట మానవ జీవిత పరమార్థం.

**సాక్ష్యము**

# నేను ప్రేమించు వారినందరిని

గుంటూరు జిల్లా తెనాలిలో ఐతానగరం ప్యాడిసన్‌పేట నివాసినైన నా పేరు తెనాలి అప్పారావు. మా తండ్రి రామస్వామి, తల్లి రత్నమ్మగారు నా చిన్నతనములోనే చనిపోయారు. ఇంటికి నేను పెద్దవాడను. నాకు ఇద్దరు చెల్లెళ్ళు, ఒక తమ్ముడు ఉన్నారు. నేను కోర్టులో పని చేస్తున్నప్పుడు వేజండ్ల వాస్తవ్యులు పూలపుల్లయ్య, గంగమ్మ గార్ల కుమార్తెతో 1962 ఫిబ్రవరి 4వ తారీఖున వివాహం జరిగింది. మాకు ఆరుగురు సంతానం.

నా భార్య పిల్లలను దేవుని భయములో పెంచుతూ ప్రతి ఆదివారం వారిని తీసుకొని చర్చికి వెళ్ళేది. నేను అందుకు సమ్మతించలేదు. నేను వారంలో ఒక్కరోజు ఇంట్లో ఉంటాను. కనుక అందరూ నాతో ఉండాలని, నాకు మంచి భోజనం తయారు చేయమని తిట్టేవాడిని. వారం రోజులు పేకాటలో, స్నేహితులతో కలసి పాప జీవితం గడిపేవాడిని. లంచాలు తీసుకుంటూ ఆ డబ్బుతో ఇంకా పాపం చేసేవాడిని. ఎంత పాపపు సొమ్ము సంపా దించానో అంతే పాపం చేసేవాడిని. డబ్బుతో గర్విష్టి అయ్యాను. ఎవరినీ లెక్క చేయలేదు. ఆ విధంగా 20 సం॥లు కోర్టులో ఒకే ఊరిలో పనిచేశాను. నా క్రియలకు ఫలితం ఈ లోకంలోనే అనుభవించాలని నేను ఎప్పుడూ ఊహించలేదు.

1992లో గుంటూరు జిల్లా కోర్టుకు బదిలీ అయ్యాను. ఒకరోజు ఆఫీసులోని ఒక వ్యక్తి వచ్చి యేసును గురించి మాట్లాడి "మీరు ప్రభువును సేవిస్తారు" అన్నాడు. "ఇలాంటి ముఖస్తుతి మాటలు చెప్పవద్దు. ఆయన పరిశు ద్ధుడు, నేను పాపిని. అదే కాక ఇంకా నాకు 8 సం॥ల సర్వీసు ఉంది. ఈ ఉద్యోగం మానితే ఎలా బ్రతకడం?" అన్నాను. ఆ సంవత్సరం అక్టోబరులో నన్ను గురజాడకు బదిలీ చేశారు. పల్నాడు ప్రాంతం వెళ్ళడానికి నేను ఇష్ట పడలేదు. ఆ ఊరు వెళ్ళకుండా ఉండటానికి ఎందరో ఆఫీసర్లను కలిశాను. నా భార్య ఆరోగ్యం బాగాలేదు అని చెప్పాను కానీ నా ప్రయత్నం ఫలించలేదు. ఇక ఉద్యోగం మీద విరక్తి కలిగింది. ఇంకా 7 సం॥ల సర్వీసు ఉండ గానే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నాను. ఏదైనా ట్యుటోరియల్ కాలేజి పెట్టాలని చూశాను.

1996 ఫిబ్రవరి 10వ తారీకు, రాత్రి 12గంటలకు నాకు గుండెపోటు వచ్చింది. మాట పడిపోయింది. నా పైచొక్కా పీకేసాను. ఆసుపత్రికి తీసుకెళ్ళమని ఏడుస్తున్న నా భార్యాబిడ్డలకు సైగ చేశాను. గుంటూరు జనరల్ హాస్పిటల్లో చేర్చారు. అక్కడ ఇంజక్షన్ చేసిన తర్వాత పెద్ద వాంతి అయింది. పూర్తిగా స్పృహ కోల్పోయాను. అప్పుడు నేను చనిపోయానని అందరూ అనుకొన్నారంట. నా కుమార్తె శ్రీదేవి నర్సు అయినందున నా వద్దనే ఉండేది. డాక్టర్లు హైదరాబాదు తీసుకెళ్ళమన్నారు. బైపాస్ సర్జరీ చెయ్యాలన్నారు. కానీ ఇంతలో నా శరీరమంతా మంటలు రేగాయి. శరీర చర్మమంతా పగిలినట్లుగా బాధ. డాక్టర్లు పరీక్షచేసి మందులు వ్రాశారు. ఆ మందులు వాడాలంటే రోజుకు 85రూపాయలు ఖర్చు చేయాలని తెలిసింది. అంత డబ్బు ఎలా తేవాలి? ఇంటికి వచ్చేశాము.

ఇంతకాలము నేను ఎంత అవివేకినో అర్థమయింది. దేవుడిచ్చిన ఆరోగ్యాన్ని పాపపు సొమ్ముతో నేను ఎలా పోగొట్టుకున్నానో, నా భార్యా బిడ్డల మాటలు లెక్కచేయక దేవుని ప్రేమను దుర్వినియోగం చేసి, నా శరీరం నాశనం చేసుకున్నాను. ఇప్పుడు దేవుని దగ్గరకు వెళ్ళాలని అనిపించ లేదు. మరణించాలనుకున్నాను. రైలు క్రిందపడి చావాల నుకున్నాను. అలా వెళుతుంటే నేను ఆత్మహత్య చేసుకున్న తర్వాత నా శరీరాన్ని పోస్టుమార్టం చేసి చాపలో చుడతారు కదా! అది గుర్తుకు వచ్చి ఇంత బ్రతుకు బ్రతికి నా జీవితం ఇలా ముగిస్తుందా? అని అనుకున్నాను.

నా అంత్యక్రియలు ప్రార్థనా పూర్వకంగా జరిపించ

డానికి ఒక పాస్టరుకి ఒప్పుకుంటే మంచిదని అనిపించి ఇంటికి వచ్చి స్నేహితునితో ఒక పాస్టరుగారిని పిలుచు కొని రమ్మన్నాను. ఆయన వెళ్ళి ఒక పాస్టరుగారిని పిలుచుకొని వచ్చాడు. నేను ఇంతకు ముందు ఆ పాస్టరు గారిని ఎన్నడూ చూడలేదు. ఆయన చేతిలో బైబిల్ ఉంది. ఆయనను "కూర్చోండి" అన్నాను. ఆయన కూర్చోలేదు. "ఏంటిసార్ పిలిపించారు?" అన్నాడు. అప్పుడు ఆయనకు నా సంగతంతా చెప్పాను. ఆయన నాకు ఒక వాక్యము చదివి వినిపించారు. ***"నేను ప్రేమించు వారందరిని గద్దించి శిక్షించుచున్నాను. గనుక నీవు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుము***" (ప్రకటన 3:19).

ఈ మాటలు ప్రభువు మీతో చెప్పుచున్నాడు. పాపులను రక్షించుటకు యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చెను. దేవుడు మిమ్ములను ప్రేమించి ఈ విధంగా జరిగించాడు. ఆయన పాదాల దగ్గర ప్రార్థించి నీ పాపము లను ఒప్పుకోండి" అని ప్రార్థించి, నాకు నీళ్ళు త్రాగించి వెళ్ళిపోయారు. అప్పుడు నేను నా భార్యను పిలిచి "నేను ఈ గది లోకి వెళ్తున్నాను. నేను పిలిచేంత వరకు తలుపు తీయ వద్దు. ఒకవేళ చనిపోతే తలుపు తీయండి" అని చెప్పి గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకున్నాను. దేవుని సన్నిధిలో నా హృదయాన్ని క్రుమ్మరించాను. ప్రలాపించాను. నా ప్రాణం కొరకు కాదు. పాపముల కొరకు. బాత్రూం వెళ్ళాలనిపించినప్పుడు పిల్లల్ని పిలిస్తే వాళ్ళు వచ్చి బాత్రూంకు తీసుకొని వెళ్ళి, మరలా గదిలో వదిలేవారు. అన్నం, నీళ్ళులేక నా శరీరం ఎండిపోయింది. 5 రోజులు గడిచాయి. కళ్ళు తెరిచినా కారుచీకటిగా ఉంది.

"ప్రభువా! పాపినైన నన్ను కరుణించు. నేను బ్రతికితే నీకు సాక్షిగా ఉంటాను" అంటున్నాను. ప్రభువు సిలువలో ఎన్నో శ్రమలనుభవించారు అని వినినప్పుడల్లా నేనెన్నడూ దుఃఖించలేదు. ఈనాడు నా కొరకై నేను ఏడుస్తున్నాను. దేవుడు నాకు మంచి ఆరోగ్యం ఇచ్చినప్పుడు ఆయన కృపను ఎన్నడూ తలంచలేదు. కానీ ఈనాడు? మానవ జన్మ ఎంత బలహీనమైనదో గ్రహించాను. నేను చని పోయినా నావలె దేవుని కృప నెరుగక, ఆయన ప్రేమను ఆసరా చేసుకొని, నా వలె గర్వములో పాపములో, జీవించేవారికి ఈ బాధ ఎలా తెలుస్తుంది? అనుకున్నాను.

7వ రోజున స్పృహ కోల్పోయాను. మెల్లని స్వరం వినిపించింది. ఒక శక్తి నన్ను తాకింది. "బిడ్డా! దుఃఖించ వద్దు. నేను ఉన్నాను" అనిన ప్రభువు మాట విన్నాను. అప్పుడు నా గుండె చిన్నగా కొట్టుకుంటున్నట్లుగా అను భూతి చెందాను. నా గదిలోనుంచి సంపూర్ణ ఆరోగ్యంతో బయటకు వచ్చాను. ఇంకా ఐదు రోజులలో చనిపోతా నని చెప్పిన డాక్టరు వద్దకు వెళ్ళాను. ఆయన నాకు పూర్ణస్వస్థత వచ్చినట్లుగా చెప్పారు.

1996 డిసెంబరు 31న బాప్తిస్మం తీసుకున్నప్పటి నుండి బైబిల్ చదువుతూ, ఎక్కువ సమయం గడిపాను. నేను మరణించవలసిన రోజున ప్రభువు పాస్టరు గారిని పంపి ప్రకటన గ్రంథంలో "నేను ప్రేమించు వారందరిని శిక్షించుచున్నాను. గనుక నీవు ఆసక్తి కల్గి మారుమనస్సు పొందుమని గద్దించి ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైననూ నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనునూ, నాతో కూడా అతను భోజనం చేయుదుము" అనిన ప్రభువు మాటలను విని పించి నన్ను రక్షించారు కాబట్టి దేవుడు నాతో మాట్లాడిన ఆ మాటలనే నావంటి సోదరు లకు చెప్తూ, సాక్ష్యమిస్తూ, నేను ఆయన సేవచేస్తున్నాను. ప్రభువు నామమునకు స్తోత్రములు.

**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా**
**మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే**
**ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**
**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,**
**ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక**
**6వ లైను, క్లాపేట, ఒంగోలు-523001**
**ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726**

## ఇశ్రాయేలుకు (క్రైస్తవులకు)

# తెలివిలేదు, యోచింపరు

“మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుటవలన రూపాంతరము పొందుడి” (రోమా 12:2). దేవున్ని వ్యక్తిగతంగా తెలిసికోకుండా ఈ లోకమర్యాదను అనుసరిస్తూ ఆచారపరంగా దేవున్ని ఆరాధించే క్రైస్తవులే ఎక్కువగా ఉన్నారు. ఆచారాలు, మనుష్యులు కల్పించే పద్ధతులు ఈ లోకమర్యాదను ప్రతిబింబిస్తాయి. దేవుడు చెప్పినట్లు చేయకుండా ఈ లోకములో దేవునికోసం మనం ఏం చేసినా అది ఈ లోకమర్యాదే అవుతుంది. 'నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించు' అన్నది పాటించకుండా చర్చికి వెళ్ళి చందాలు ఇవ్వడమనేది 'ఈ లోకమర్యాద'. క్రైస్తవులు యేసుక్రీస్తు చెప్పినట్లు చేయకుండా వారిముందు 'చర్చి' అనే విగ్రహాన్ని పెట్టి దానికి మ్రొక్కేలా ప్రేరేపిస్తుంది సాతాను. క్రైస్తవులు అది గ్రహించకుండా చర్చికి వెళ్ళి చందా ఇస్తే చాలు పరలోకము పోతామన్న భ్రమలో ఉన్నారు. అన్యజనులు పాపాలు చేస్తూనే అప్పుడప్పుడు వారి దేవున్ని దర్శించుకొని కానుకలు ఇవ్వడం ద్వారా పాపాలు ప్రక్షాళణ అయ్యాయని భావించినట్లు, క్రైస్తవులు కూడా యేసుప్రభువు చెప్పినట్లు చేయకుండా తమ ఇష్టానుసారం జీవిస్తూ చర్చికి వచ్చి చందా ఇవ్వడం ద్వారా వారి పాపాలన్నీ పరిహారం అయినట్లు భావిస్తున్నారు. యేసుప్రభువు *“నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు”* (యోహాను 14:6) అని చెప్తే కొంతమంది పాస్టర్లు మాత్రం మా చర్చికి వస్తే డైరెక్టుగా పరలోకరాజ్యము పోతారు అని సంఘస్తులను నమ్మిస్తారు. 'నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు' అంటే, యేసుప్రభువు చర్చిలో ఉన్నా డనుకొని చర్చికి వెళ్ళడాన్ని గొప్పగా భావిస్తారు క్రైస్తవులు. అందరి దగ్గర బైబిల్ ఉంటుంది కానీ, బైబిల్ చదివి దేవున్ని తెలుసుకొనేవారు చాలా తక్కువమంది ఉంటారు. సంవత్సరాల తరబడి చర్చీకి వెళ్ళేవారు ఎందుకు **'మారుమనస్సు'** పొందలేకపోతున్నారంటే, వారు బైబిల్ కంటే చర్చికి, పాస్టరుకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన. 'ఈ లోకమర్యాదను' అనుసరించి నడుచుకొనేవారు ఎప్పటికీ మారలేరు. దేవుడు మనకు బైబిలు ఇచ్చింది వ్యక్తిగతముగా బైబిలు చదివి దేవున్ని తెలుసుకోవాలనే తప్ప నాకు కూడా బైబిలు ఉంది అని చెప్పుకోడానికి కాదు. ఈ రోజుల్లో యూట్యూబ్ ద్వారా బైబిలు జ్ఞానములేని అనేకులు వాక్యము బోధిస్తున్నారు. మనకు బైబిలు జ్ఞానము లేకపోతే తప్పు త్రోవలో వెళ్తాము. *“అబద్ధప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ద బోధకులుందురు; వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకుతామే శీఘ్ర ముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నా భిప్రాయములను రహస్యముగా బోధించుదురు”* (2పేతురు 2:1). అబద్ధ బోధకులు విపరీతంగా పుట్టుకొస్తున్న ఈ రోజుల్లో ఏది నిజమైన వాక్యమో, ఏది కల్పితమో తెలుసు కోవాలంటే ప్రతిఒక్కరూ బైబిలును పరిశీలనగా తెలుసు కోవాలి. ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో తెలుసుకోవాలంటే బైబిలు గ్రంథమును పరిశీలనగా తెలుసుకోవాలి. అప్పుడే మన మనసు మారి రూపాంతరము చెందగలము.

దేవుని జనాంగముగా పిలువబడే క్రైస్తవులు దేవుని సంబంధమైన జీవితం జీవించాలని దేవుడు కోరుకుంటాడు. అయితే సాతాను ఈ లోకమర్యాదను అనుసరించి నడుచుకొనేలా అనేకమైన తంత్రములను మనుష్యుల ముందు ఉంచి ఈ లోకానుసారమైన జీవితం జీవించేలా చేస్తుంది. సాతాను తంత్రములు తెలుసుకోలేని క్రైస్తవులు తెలివిగల వారో కాదో ఆలోచించుకోవాలి.

# కొడవటికంటి సామ్యేల్ రాజేంద్రగారి ప్రస్థానం

తండ్రి : కొడవటికంటి కృపాదానం

తల్లి : కూచిపూడి హన్నమ్మ 12 మంది సంతానములో 17-08-1940 తేదీన జ్యేష్ఠకుమారుడుగా జననం.

ప్రాథమిక విద్య : 1947 విట్టికర్ గార్ల్స్ స్కూల్, సామర్లకోట, తూ.గో జిల్లా

మాధ్యమిక విద్య: 7వ తరగతి, గొల్లపూడి హైస్కూల్, మర్సపూడి, నూజివీడు, 1952-1957, ఎ.బి.యం.హైస్కూల్, ఒంగోలు

పి.యు.సి. : 1958 ఎ.సి.కాలేజి, బాప్టిస్టు స్టూడెంట్స్ సెంటర్, కన్నావారితోట, గుంటూరు (విలియంకేరి)

డిగ్రీ : 1959 బి.ఎ. 3 సం॥లు సి.యస్.ఆర్.శర్మకాలేజి, ఒంగోలు (మొదటి బ్యాచ్)

ఎన్.సి.సి. : 'బి' సర్టిఫికేట్, శర్మకాలేజి, ఒంగోలు

ఉద్యోగం : 1961లో డి.యం.అండ్ హెచ్.యస్, హైదరాబాద్‌లో జూనియర్ అసిస్టెంట్

వివాహము : 1964 జనవరి 4న వివాహము

H ఒంగోలులో స్థాపింపబడిన క్లౌ యూనియన్‌నకు మొదటి ప్రెసిడెంట్ రావూరి కృపారావుగారు. తదుపరి మూడు పర్యాయాలు కొడవటికంటిగారు ప్రెసిడెంట్‌గా ఎన్నికైనారు.

H 1963లో రామాయపట్నం బైబిల్ సెమినరీ యూత్ రిట్రీట్‌లో-మారిష్ బ్లాశ్చర్డ్ మరియు జి.ఆర్.క్రోగార్ల దైవ వర్తమానములో క్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించుట

H 1964లో ఒంగోలు టౌన్ సి.ఇ ర్యాలికి ప్రెసిడెంట్‌గా ఎన్నిక

H 1964లో క్రొత్తపట్నం దేవునితోటలో అనాథ శరణాలయము ప్రారంభం.

H 1965లో రెవ. బెంజిమెన్ కృపానిధి, రెవ. స్కాట్‌గార్ల గ్లాడ్ టైడింగ్స్ పబ్లికేషన్, కరీంనగర్ వారి సహకారంతో ఒంగోలులో క్రైస్తవ పుస్తకశాల స్థాపన.

H 1966లో ట్రూత్ ప్రింటింగ్ ప్రెస్ ఒంగోలులో స్థాపన

H 1972 ఆగష్టులో 'వరల్డ్ విజన్' ఆహ్వానం మేరకు అమెరికాలోని పాసడీనా, కాలిఫోర్నియా సందర్శన.

H 1977-1979 భారతి ప్రింటింగ్ ప్రెస్ ఒంగోలులో స్థాపన (గవర్నమెంట్ గజిట్ ప్రింటింగ్).

H 1992-1995 మద్రాసులోని ఇండియా బైబిల్ లిటరేచర్ వారి స్కూల్ ఆఫ్ ఇవాంజలిజమ్‌లో కరస్పాండెంట్‌గా మరియు లిటరసీ ఇండియా ట్రస్ట్ వారి వయోజన విద్య కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసరుగా సేవలు.

H 1995లో 'మడిమెను పట్టుకొనినవాడు' తొలి పుస్తక రచన ప్రారంభం.

H 1995-2019 వరకు వారి రచనలు మొత్తం 40 పుస్తకాలు ప్రచురించబడ్డాయి.

H 1999 నుండి 'హన్నాకృప' మాసపత్రికను నడిపించారు.

H చివరి పుస్తకము 'మిక్కిలి సాత్వికుడు' (మోషే కథ)



H 1-5-2002న బెంగుళూరులోని 'గుడ్‌షెపర్డ్ బైబిల్ కాలేజి' రెవ. డా॥ జి. రాజేశ్వరరావుగారి ద్వారా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడింది.

H 2012లో ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్లుగా కొనసాగిన శ్రీమతి డా॥ ఝాన్సీ కె.వి.కుమారి, శ్రీ డా॥ నల్లూరి బాబూరావుగార్లు కొడవటికంటిగారి సాక్ష్యాన్ని రికార్డు చేసి

1-11-2012న ఆంధ్రప్రదేశ్ అవతరణ రోజున ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం చేశారు.

H 2-12-2012న హైదరాబాద్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో రెవ.డా॥ దాసుబాబుగారిచే పుస్తకావిష్కరణ మరియు సన్మానము.

H 5-12-2012న డా॥ యన్. జయకుమార్‌రావుగారి ఆధ్వర్యంలో కవి, గేయ రచయిత శ్రీ జాలాదిగారిచే విశాఖ పట్నంలో సన్మానం.

H 2001లో బిషప్ మూర్తోటి సంపత్ శాంతవర్ధన్‌గారిచే కొడవటికంటిగారి రెండవ నవల 'ఆసెనతు'ను చలనచిత్ర దృశ్యకావ్యంగా నిర్మించుటకు సన్నాహము జరిగినది. వారు మహిమ ప్రవేశము చేసిన తర్వాత వారి సేవకాడిని మోయు చున్న జ్యేష్ఠ కుమారుడు షాలి విక్రాంత్‌వర్ధన్‌గారు ఆసెనతు సినిమా నిర్మించుటకు అంగీకరించారు.

H 21-12-2013న గౌరవనీయులు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిగారిచే జూబ్లీహాలు హైదరాబాద్‌లో "గొప్ప క్రైస్తవ రచయిత" అవార్డు స్వీకరణ




H 03-07-2023న ప్రభువునందు నిద్రించెను.



## కొడవటికంటిగారి రచనలు

| | | |
|---|---|---|
| 1. | జప్నత్సనేహు (ఆసెనతు) | రూ. 250 |
| 2. | అపొస్తలుడు (బర్నబా, తిమోతి) | రూ. 250 |
| 3. | గోత్రకర్త (మడిమెను పట్టుకొనినవాడు) | రూ. 250 |
| 4. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |
| 5. | నా చిత్తానుసారుడు | రూ. 250 |
| 6. | నా స్నేహితుడు | రూ. 250 |
| 7. | గుంట నుండి మింటికి | రూ. 50 |
| 8. | విశ్వాసంలో ఓ మెట్టు | రూ. 60 |
| 9. | విశ్వాసంలో మరో మెట్టు | రూ. 65 |
| 10. | తోటలో పనివాడు | రూ. 20 |
| 11. | గోత్రకర్త (యాకోబు) | రూ. 50 |
| 12. | నా కుటుంబము | రూ. 25 |
| 13. | నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | రూ. 50 |
| 14. | నా కుమారి (రూతు) | రూ. 60 |
| 15. | అంత్యదినములలోని యదార్ధ ప్రవక్త | రూ. 50 |
| 16. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | రూ. 65 |
| 17. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | రూ. 65 |
| 18. | ప్రయాణంలో ఓ మజిలి | రూ. 65 |
| 19. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | రూ. 65 |
| 20. | సువార్తలలోని యేసుకథ | రూ. 75 |
| 21. | యేసుకథ రెండవ భాగం | రూ. 75 |
| 22. | యేసుకథ మూడవ భాగం | రూ. 75 |
| 23. | జీవనమంతయు | రూ. 40 |
| 24. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | రూ. 65 |
| 25. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | రూ. 65 |
| 26. | ఓ చినుకునవుతా... | రూ. 30 |
| 27. | పరలోకము - నరకము | |
| 28. | విశ్వాసము విజయము-1 | రూ. 70 |
| 29. | విశ్వాసము విజయము-2 | రూ. 70 |
| 30. | విశ్వాసము విజయము-3 | రూ. 70 |
| 31. | హదస్సా | రూ. 70 |


పుస్తకములు కావలసినవారు :
రెవ. డా॥ కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర
కృపాదానంగారివీధి, క్లౌపేట, 6వ లైను
ఒంగోలు-523001
ప్రకాశం జిల్లా, ఫోన్ : 9440217726

# బైబిల్ ప్రాముఖ్యత

పౌలుగారు కొలొస్సయులకు వ్రాస్తూ క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి' (కొలొస్స 3:16) అని వ్రాశాడు.

యేసుక్రీస్తు వారి పరిచర్య దినాలలో ఒక స్త్రీ ఆయనను చూచి 'నిన్ను' మోసిన గర్భమును నీవు కుడిచిన స్తనములును ధన్యములైనవని కేకలు వేసి చెప్పగా ఆయన అవును గాని మరి దేవుని వాక్యము విని దాని గైకొను వారు మరి ధన్యులు" అని చెప్పెను (లూకా 11:27,28).

ఇలా చెప్పుకుంటుపోతే ఈ వాక్యము యొక్క బలమైన శక్తి, గుణ గణాలు కష్టసమయాలలో మనకిచ్చు ఆదరణ కనిపిస్తుంది.



1. యెహోవా వాక్కు చేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరి చేత వాటి సర్వసమూహము కలిగెను. (కీర్తనలు 33:6).

2. ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేసెను. ఆయన వారు పడిన గుంటలలో నుండి వారిని విడిపించెను (కీర్తనలు 107:20).

3. వాటి వలన (యెహోవా న్యాయవిధులు) నీ సేవకుడు హెచ్చరిక నొందును. వాటిని గైకొనుట వలన గొప్పలాభం కలుగును (కీర్తనలు 19:11).

4. నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రదికింపుము (కీర్తనలు 119:25).

5. యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యధార్ధమైనది. అది ప్రాణమును తెప్పరిల్లజేయును (కీర్తనలు 19:7).

6. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి (కీర్తనలు 19:9).

7. అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును. (1పేతురు 1:24).

8. నీ మాట మిక్కిలి స్వచ్ఛమైనది అది నీ సేవకునికి ప్రియమైనది (కీర్తనలు 119:140).

9. నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను. తప్పు మార్గములన్నియు నాకసహ్యములాయెను (కీర్తన 119:104).

10. నీ ధర్మశాస్త్రమును ప్రేమించు వారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు (కీర్తనలు 119:165).

11. యౌవనస్తులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచు కొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచు కొనుట చేతనేగదా? (కీర్తనలు 119:9).

12. దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలం పులను ఆలోచనలను శోధించు చున్నది (హెబ్రీ. 4:12).

13. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది (2తిమోతి3:16-17).

14. వేలకొలది వెండి బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు (కీర్తనలు 119:72).

15. నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది (కీర్తనలు 119:105).

16. అది (వాక్యము) నా హృదయములో అగ్నివలె మండుచు నా యెముకలలోనే మూయబడి యున్నట్లున్నది. (యిర్మీయా 20:9).

17. నా మాట అగ్నివంటిది కాదా? బండను బద్దలు చేయు సుత్తెవంటిది కాదా! (యిర్మీయా 23:29).

**(మిగతాది 19వ పేజిలో)**

# మదర్ తెరీసా

ఫ్రెంచివారు, స్విస్‌వారు, బెల్జియంవారు, కెనడావారు ఉదారమైన వారు. వీరు తీవ్రమైన ఎముకల సమస్యలతో బాధపడే పిల్లల్ని లేదా పోలియోతో బాధపడేవారిని, మానసిక వ్యాధులున్న వాళ్ళని తీసుకుని పెంచడానికి ఇష్టపడతారు. కొన్ని కుటుంబాల వారికి కన్న సంతానమున్నాగాని పై లోపాలు ఉన్న పిల్లల్ని దత్తత చేసుకుని వారి బిడ్డలతో సమానంగా పెంచడానికి ఇష్టపడతారు. 'నా కడుపున పుట్టిన బిడ్డ నాది అనుకోవడం అహంకారం' అని వారి అభిప్రాయం. అనాథలైన వికలాంగులకు తమ ప్రేమను పంచడం వారి అదృష్టంగా భావిస్తారు. లుసానెలోని ఒక స్విస్ కుటుంబం ఒక బిడ్డను దత్తత తీసుకుందామని అనుకున్నప్పుడు, వారికి ఇద్దరు బిడ్డలను దేవుడు అనుగ్రహించారు. అయినా జబ్బుతో ఉన్న అనాథ బిడ్డను కూడా దత్తత తీసుకుని పెంచాలని నిర్ణయించుకుని, మదర్ తెరీసా దగ్గర జోమిల్లర్ ద్వారా మూడు వారాలకోసారి రక్తమార్పిడి చేయిస్తే తప్ప ఆర్నెల్లకు మించి బతకని ఒక పిల్లవాడిని తెచ్చుకున్నారు. ఈ పిల్లవాడి కోసం ఈ కుటుంబం త్యాగాలు చేయవలసి వచ్చింది. వైద్యం చేయించడానికి వారి జీతం సరిపోక కారు కూడా అమ్మి వేయాల్సి వచ్చింది. చూసిన వారంతా వారికి పిచ్చి పట్టిందనే వారట. కాని ఆ పిల్లవాని మీద మమకారం వారికి ఏ మాత్రం తగ్గలేదు. పరలోకంలో వారి నిధి అధికమౌతుందనే వారట.

మదర్ తెరీసా ఎంతగానో అభిమానించే పిల్లవాడు ప్రిన్స్. బల్లెస్ట్రాజ్ కుటుంబము స్విట్జర్లాండ్‌లోని సియరె అనే పర్వత ప్రాంత పట్టణంలో ఉంటున్నారు. బల్లెస్ట్రాజ్ అవిటి పిల్లలకు ఉపయోగించే పనిముట్లు, వస్తువులు చేయుటలో నిపుణుడు. ప్రిన్స్‌కు ఏడాదిన్నర వయసున్నప్పుడు బల్లెస్ట్రాజ్ కుటుంబం అతనిని దత్తత తీసుకున్నారు. ప్రిన్స్‌కు మొండెం క్రింద భాగం, రెండు కాళ్ళు లేవు. చేతులు ముందుకు మామూలుగా ఉండాల్సింది వెనక్కి తిరిగి ఉంటాయి. ఈ బిడ్డ అందరివలె బ్రతకాలని ఈ దత్తత చేసుకున్న దంపతులు ఆకాంక్షించారు. ఆ పిల్లవాడి వర్చస్సు, ప్రశాంతత, కలుపు గోలుతనం కొట్టొచ్చినట్లు కన్పిస్తాయి. కొందరు నిపుణులు అతని మొండెం భాగాన్ని రబ్బరు పాత్రలో అమర్చిపెట్టారు. దాన్ని కృత్రిమమైన రెండు పాదాలకు బిగించారు. బ్యాటరీతో నడిచే చక్రాల బండిలో బడికి పంపేవారు. ప్రిన్స్ ఆ కుటుంబంలో ఆరో వాడు. ఆ దంపతుల కడుపున పుట్టిన వాళ్ళు ముగ్గురు. సబిత అనే రెండేళ్ళ మానసిక సమస్యలున్న అమ్మాయిని, మాయ అనే ఆరేళ్ళ పిల్లను దత్తత తీసు కున్నారు. గుర్జాన్ అనే కళ్ళు కనిపించని పిల్లవాడిని, సప్న అనే మానసిక రోగిని కూడా దత్తత చేసుకున్నారు. పదిమంది పిల్లలతో బల్లెస్ట్రాజ్ ఇల్లు నిండింది. ప్రేమకుమారి అనే అమ్మాయికి చేతులు, కాళ్ళు లేవు. బల్లెస్ట్రాజ్ దంపతులు ప్రేమకుమారిని కూడా తెచ్చుకోవాలనుకున్నారు. అప్పటికే ఆ పిల్లకి పదేళ్ళు. మామూలుగా దత్తత తీసుకొనే వయసు కంటే చాలా ఎక్కువ. బల్లెస్ట్రాజ్ భార్య ఆ పిల్లను గురించి విన్నాక తమ ఇల్లే ఆ ప్రేమకుమారి ఇల్లు కావాలని అనుకున్నారట. ఈ విధంగా బల్లెస్ట్రాజ్ ఇల్లు పదకొండుమంది పిల్లలతో సంతోషానందాలతో విలసిల్లే గృహంగా మారింది.

సియెరెకి దగ్గర్లో ఉంటున్న మచెడ్ దంపతులు రాణి అనే అమ్మాయిని దత్తతకు తీసుకున్నారు. రాణినేగాక మరో ఆరుగురు పిల్లల్ని పెంచుకున్నారు. మొదట్లో ఇద్దరు అబ్బాయిలను పెంచుకున్నారు. కంపూచియా యుద్ధంవల్ల అనాథలైన వారు. తర్వాత రాజ్, సూరజ్ అనే అన్నదమ్ములను దత్తతకు తెచ్చుకున్నారు. వీళ్ళిద్దరు డార్జిలింగ్ పిల్లలు, ఇంట్లో నలుగురు మగపిల్లలున్నారు, ఆడపిల్లలు కూడా ఉంటే బాగుంటుందని ముగ్గుర్ని దత్తత తీసుకున్నారు. ఆరేళ్ళ గీత, మూడేళ్ళ బిందు, నాలుగేళ్ళ రాణి. బిందుకు చెముడు, మూగ. వీళ్ళంతా ఆదరించే కుటుంబంలో హాయిగా జీవిస్తున్నారు. రాణి కిలకిల నవ్వుతూనే ఉండేది. ఆ పిల్ల వల్ల మచెడ్ కుటుంబం మరింత సంపన్నం అయినట్లు కనిపించేదట. ఎవరికీ అక్కర్లేని పిల్లల్ని మదర్ తెరీసా పెంచి పెద్ద చేసేవారు. దత్తత వయసు దాటని అబ్బాయిలను

మిషనరీస్ బ్రదర్ ఆఫ్ చారిటీ గృహాలకు పంపేవారు. అక్కడ వారికి చదువు చెప్పించి, ఏదో వృత్తి విద్య నేర్పించేవారు. ఉద్యోగం దొరికేందుకు సాయం చేస్తారు. మామూలుగా ఈ పిల్లల చదువు, బాధ్యత మోసే వాళ్ళను చూసేవారు. అలా బాధ్యత మోసే వారలే వేలాదిమందికి చదువు చెప్పిస్తుండేవారు. పిల్లలు చదువునందు రాణిస్తే యూనివర్సిటీ చదువుల వరకు చదువుతుండేవారు. చదువు సంధ్య అబ్బని అమ్మాయిలకు పెళ్ళిళ్లు చేసి పంపేవారు. మదర్ తెరీసా ప్రతి వాళ్ళకి ఏదో కొంత కట్నం ఇచ్చేటంత వాస్తవికంగా ఉండేవారు. కొన్ని చీరలు, వంటపాత్రలు, కుర్చీలు, బల్లలు. కొద్దిగా డబ్బు బ్యాంక్ డిపాజిట్‌లో వాళ్ళ పేరు మీద వేసి ఉంచేవారు. వాటిని పాటించకుండా ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయడం కష్టం. మదర్ తెరీసా ఆలోచనలు, పనులు ఆచరణాత్మకంగా ఉంటాయి. శిశుభవన్‌లో పెరిగిన అమ్మాయిలు చక్కగా కాపురాలు చేసుకుంటున్నారు. వాళ్ళ వాళ్ళ కుటుంబాలు వాళ్ళకు ఉన్నాయి. కలకత్తాలోనే ఉంటున్న వాళ్ళు ఎక్కువగా మదర్ హౌస్‌కు వస్తూనే ఉంటారు. ముఖ్యంగా పండగలప్పుడు మదర్ తెరీసా కూడా హాజరై ఆ కుటుంబాలను ఆశీర్వదిస్తుంటారు.

క్రీ.శ. 1204 సం॥ము ఇప్పటికి 822 సంవత్సరముల క్రితం ఇటలీలోని అస్సిసీ అనే పట్టణంలో జరిగిన సంఘటన మనందరము తెలుసుకొనుటకు దేవుని కృపయై యున్నది. సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సీస్ (1182-1226) జీవిత చరిత్రను మదర్ తెరీసా తన పన్నెండు ఏళ్ళ ప్రాయంలో చదివి ఎంతో ఉత్తేజపరచబడినది. మదర్ తెరీసా తన జీవితంలో సెయింట్ ఫ్రాన్సిస్‌ను మాదిరిగా మార్గదర్శకంగా తీసుకున్నారు. ఫ్రాన్సిస్ తండ్రి శరీర సంబంధ సుఖభోగాలు కల్పిస్తే తల్లి దేవుని యెడల ఆత్మసంబంధమైన విశ్వాసమును కలిగించింది. 1202 సం॥లో ఫ్రాన్సిస్ తన 19వ యేట యుద్ధంలో పాల్గొని బంధీగా చెరపట్టబడిన ఒక సంవత్సరం తరువాత జబ్బుపడి విడుదల పొంది అస్సీసీ పట్టణానికి తిరిగి వచ్చాడు. జబ్బు నుండి స్వస్థతపడి మరి యొకసారి యుద్ధంలో పాల్గొనటానికి వెళ్తూ మరొకసారి మార్గంలో జబ్బుపడ్డాడు. రాత్రి సమయంలో ప్రభువు స్వరము విన్నాడు. 'ప్రభువా, నన్నేమి చేయమంటావ'ని అడిగాడు. ఆ స్వరము 'ఇంటికి వెళ్ళు నీవేమి చేయవలెనో బోధించెదను' అని చెప్పినప్పుడు తన ఖరీదైన యుద్ధపరికరములను ఒక పేద సైనికునికి ఇచ్చి అస్సీసికి తిరిగి వచ్చాడు. పేదలైన నిర్భాగ్యులపట్ల దయకలిగి వారి సేవ మొదలుపెట్టాడు. 1206లో 24 సం॥ల వయస్సులో సెయింట్ డొమియన్ చర్చిలో సిలువ ముందు ప్రార్థిస్తుండగా మరియొకసారి దేవుని స్వరము మాట్లాడి 'ఫ్రాన్సిస్, నా యిల్లు పడిపోయి పాడైపోవు చున్నది. నీవు బాగుచెయ్యి' అన్నప్పుడు వెంటనే ఆ పనిలో నిమగ్నమయ్యాడు. తండ్రికి ఇవన్నీ నచ్చక అతన్ని ఇంట్లో నిర్భంధించినా సరికానందున బిషప్ ఎదుట తన కుమారుని విడనాడుచున్నట్లు ప్రకటించినప్పుడు ఫ్రాన్సిస్ కూడా తన కుమారత్వమును వదలుకొని తన తండ్రి డబ్బును, తన శరీముపై బట్టలను తండ్రికి ఇచ్చివేసి సెయింట్ డొమియన్ చర్చి గురువు వద్ద నివసించాడు. సువార్త యెడల పిచ్చి పట్టినవాడై ప్రభువు సేవలో పరమతండ్రి చిత్తానుసారము తాను అతి సాత్వీకునిగా ఉండగోరినట్లు తీర్మానించుకున్నాడు.

ఫ్రాన్సిస్ చిన్నతనంలో కుష్ఠు వ్యాధిగ్రస్తుల గురించి విన్నాడు. కుష్ఠురోగమునునది శాపమనేవారు. జనుల మధ్యకు వస్తే ఆ వ్యాధి వేరొకరికి అంటుతుందని భయభ్రాంతులతో నుండెడివారు. లోకంలోని బంగారమంతా ఇస్తామన్నా ఒక కుష్ఠువాడిని తాకడానికి కూడా ఇష్టపడని రోజులివి. ఒకరోజు 1204లో ఫ్రాన్సిస్‌కు ఒక కుష్ఠురోగి తారసపడ్డాడు. వెనక్కి తిరిగి పారిపోదామనిపించింది. కాని సాండియానో సిలువ పారిపోకుండా నిరోధించింది. ఆ కుష్ఠురోగి చింపి గుడ్డలు వేసుకొని నెమ్మదిగా వస్తూ బ్యాండేజి కట్టిన చేతులను అడ్డుగా పెట్టుకొని విచారంతో కూడిన నమ్రతతో తీయని చూపు చూస్తూ తన వద్దకు రావద్దని అంటున్నాడు. **(సశేషం)**

**సండేస్కూల్/V.B.S. బుక్స్**
**మరియు గేమ్స్ కొరకు**
**ఫోన్: 9440217726**

# తల్లిదండ్రులారా!

తల్లిదండ్రులు బిడ్డల మీద అతిగా జాలి చూపించడం, గారాభం చేయడంప్రేమ అనుకుంటారు. పసివయస్సులో మీ పిల్లల మీద చూపించే ప్రేమ తాత్కాలికమైనది. పెరిగి పెద్దయ్యాక అలాంటి గారాభం చేసే ప్రేమని చూపించలేరు. పసివయస్సులో ఉండే ప్రేమ అనేది పక్షులు, జంతువులలో కూడా ఉంటుంది. వాటికి సమాజం,క్రమ శిక్షణ, ఆజ్ఞలు, విధులు, కట్టడలు ఇలాంటివేమి ఉండవు కాబట్టిఅవి ఎలా పెరిగినా వాటికి నష్టం లేదు. కానీ, మనుష్యలకి సమాజం ఉంటుంది, ప్రతి దానికి కట్టడలు, విధులు, ఆజ్ఞలు ఎన్నో పాటించాల్సి ఉంటుంది. వీటన్నిటిని చిన్నప్పటి నుండే పిల్లలకు నేర్పకుండా 'అతి గారాభం' చేస్తే, వారు పొగరు బోతుతనంగా తయారవుతారు. తరువాత వారిని నియంత్రించటం చాలా కష్టమవుతుంది. గారాభం చేసే క్రమంలో పిల్లలు అడిగిన దానికంటే ఎక్కువ చేయడం, అవసరంలేని వాటిని ఇవ్వడం వలన వారికి కష్టమంటే ఏమిటో తెలియకుండా చేసిన వారవుతారు. *"వారు దీనిచేత అభ్యాసము నొందవలెనని దేవుడు మానవులకు ఏర్పాటు చేసిన ప్రయాసము బహు కఠినమైనది"* (ప్రసంగి 1:13). అభ్యాసము నొందవలెనని దేవుడు మనుష్యులకు ఏర్పాటు చేసిన కట్టడలు, విధులు, ఆజ్ఞలను తల్లిదండ్రులు నేర్పకపోతే దాని పర్యవసానం చనిపోయాక నరకానికి పోవడమే కాకుండా, ఇక్కడ భూమి మీద బిడ్డల వలన ప్రత్యక్ష నరకం అనుభవిస్తారు. మీరు మీ బిడ్డలను ప్రాణానికి ప్రాణంగా(అతి గారాభం) ప్రేమించింది గుర్తుకొచ్చి కుమిలి కుమిలి ఏడుస్తారు. అందుకే సొలొమోను సామెతలు గ్రంథములో చిన్నబిడ్డల గురించి చాలా విషయాలు వ్రాశాడు. *"బెత్తమును గద్దింపును జ్ఞానము కలుగజేయును అదుపులేని బాలుడు తన తల్లికి అవమానము తెచ్చును"* (సామెతలు 29:15). *"బాలుని హృదయములో మూఢత్వము స్వాభావిక ముగా పుట్టును శిక్షాదండము దానిని వానిలోనుండి తోలివేయును"* (సామెతలు 22:15). మీ బిడ్డలను అవసరానికి మించిన మోతాదులో ప్రేమించటం వలన వారు తప్పు చేసినప్పుడు మీరు వారిని దండించలేరు. పైపెచ్చు మీ ప్రేమని అలుసుగా తీసుకొని వారు చేసేది తప్పే కాదు అన్నట్లు ప్రవర్తిస్తారు పిల్లలు. బిడ్డలను అతి గారాభం చేయడం వలన వారు ఇంట్లో అజమాయిషీ చేయడమే కాకుండా ఎదిరించే స్వభావం వస్తుంది. ఆ స్వభావం ఇంటి వరకే పరిమితం కాకుండా స్కూల్లో తోటి పిల్లల మీద చేస్తారు. వారు పెద్దయ్యేకొద్దీ సమాజానికి చీడ పురుగుల్లా మారడానికి కారణం తల్లి దండ్రుల గారాభమే. గారాభం చేయడమంటే తప్పు చేసినప్పుడు బెత్తము వాడకపోవడం, గద్దించకపోవడమే. పిల్లలలో స్వాభావికముగా పుట్టే మూఢత్వం తగ్గటానికి మందు బెత్తము వాడటం, గద్దించడం. ఈ రెండు చేయకపోవడం వలన మూఢత్వం పెరిగి పోయి తల్లిదండ్రులకు కొరకరాని కొయ్యగా మారిపోతారు. ఇలాంటి పిల్లలే పెద్దవారయ్యాక అసాంఘీక శక్తులుగా మారతారు. తద్వార తల్లిదండ్రులకు ఎంతో చెడ్డపేరు వస్తుంది. వృద్ధాప్యంలో మీ బిడ్డలనుబట్టి మీరు సంతోషంగా ఉండాలంటే దేవుడు చెప్పినట్లు (*"నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. **నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి,** నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటినిగూర్చి మాటలాడవలెను;"* (ద్వితీయో 6:6-9) మీ బిడ్డలనుపెంచాలి. **మీ బిడ్డలపట్ల ఇది దేవుని చిత్తమైయున్నది.**

చాలామంది తల్లిదండ్రులు కన్నబిడ్డల కంటె వారి వ్యక్తిగత విషయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. బిడ్డలను కంటారే కానీ వారి ఆలనా పాలన గాలికొదిలేసి సరదాలు, షికార్లుకి ప్రాధాన్యత ఇచ్చే తల్లిదండ్రులు స్వార్ధపరులే కదా. పెళ్ళి చేసుకున్న తర్వాత పిల్లలు పుట్టటం సహజం. ఒకవేళ చాలాకాలం పిల్లలు పుట్టకపోతే అవమానంగా ఫీలవుతారు.

డాక్టర్ల దగ్గరకు వెళ్తారు, చెట్లకు పుట్లకు మ్రొక్కుతారు, ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. ఇదంతా పిల్లల మీద మమకారంతో కాదు కానీ, సమాజంలో వారికి అవమానంగా ఉంటుంది కాబట్టి. ఆడవాళ్ళయితే బిడ్డలు పుట్టకపోతే ఇంకా అవమానంగా భావిస్తారు. బైబిల్లో హన్నాకు బిడ్డలు పుట్టకపోతే దేవుని దగ్గర కన్నీళ్ళ పర్యంతమైంది. తనకు బిడ్డను ఇస్తే నీ సేవ కొరకు అప్పగిస్తాను అని చెప్పడం 'గొడ్రాలు' అన్న నింద తొలగించుకోడానికే తప్ప బిడ్డని దేవునికిఇవ్వాలి అని ఆమె కోరిక కాదు. ఎందుకంటే, హన్నాకు వెంటనే బిడ్డలు పుట్టి ఉంటే దేవుని సేవకు ఇచ్చి ఉండేది కాదేమో. రాహేలుకు చాలాకాలం బిడ్డలు పుట్టనందుకు యాకోబుతో గొడవపడి తన దాసి ద్వారా తనకు బిడ్డలు కావాలని కోరుకుంది. 'గొడ్రాలు' అనే నిందను ఆడవాళ్ళు భరించలేరు. అబ్రాహాముకి 75 సం॥లు వచ్చిన బిడ్డలు పుట్టలేదు. దేవుడు అబ్రాహాము బిడ్డను ఇస్తానని చెప్పినప్పటికీ 25 సం॥లు బిడ్డను ఇవ్వలేదు. దేవుడు 'నిన్ను ఆశీర్వదిస్తాను, నీ సంతానము ఆకాశ నక్షత్రాలవలె, ఇసుక రేణువులవలె అవుతారు' అని చెప్తున్నాడే కానీ, వెంటనే ఇవ్వలేదు. *"అందుకు అబ్రాము ప్రభువైన యెహోవా నాకేమి యిచ్చిన నేమి? నేను సంతానము లేనివాడనై పోవుచున్నానే; దమస్కు ఎలీయెజెరే నా యింటి ఆస్తి కర్తయగును గదా"* (ఆది. 15:2).బిడ్డలు లేనివారు అబ్రాహాములా వారసుడు లేడని బాధపడుతుంటారు. తమ ఆస్తి అన్యులపాలు అవుతుందని చింతిస్తుంటారు. బిడ్డలు కావాలని కోరుకోవడంలో కూడా స్వార్థము ఉండే తల్లిదండ్రులు వారిని దేవునియందు భయ భక్తులతో పెంచగలరా? తల్లిదండ్రులకు స్వార్థము ఉంటుందా అని మీరు అనుకోవచ్చు. వారు తల్లిదండ్రులైనంత మాత్రాన మనుష్యులు కాకుండా పోతారా? మనుష్యులకు ఉండే అవలక్షణాలన్నీ వారికి లేకుండా పోతాయా? అపొస్తలుడైన పౌలు తిమోతికి వ్రాసిన ఉత్తరంలో 'మనుష్యులు స్వార్ధ ప్రియులు' అని మనుష్యుల యొక్క అవలక్షణాలు చాలానే చెప్పాడు. *"ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు, బింకము లాడువారు, అహంకారులు, దూషకులు, తలిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞతలేని వారు, అపవిత్రులు, అనురాగ రహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు సజ్జనద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు"* (2తిమోతికి 3:2-4). ఒక మనిషిలోఈ అవలక్షణాలన్నీ రావడానికి కారణం వారి తల్లిదండ్రులే. చిన్నప్పటి నుండి బిడ్డలను దేవునిలో పెంచకపోతే బిడ్డలు పెరిగి పెద్దయ్యేకొద్దీ ఈ లక్షణాలన్నీ వారికి వస్తాయి. తల్లిదండ్రులు పిల్లలను దేవునిలో పెంచలేక పోవడానికి ముఖ్యకారణం వారు దేవునికంటె సుఖానుభవ మును ఎక్కువగా ప్రేమించడం వలన బిడ్డలను దేవునిలో పెంచాలన్న ఆలోచన కూడా వారికి రాదు. స్వార్ధపరులైన తల్లిదండ్రులు వారి సుఖము వారు చూసుకుంటారే తప్ప బిడ్డల ఆధ్యాత్మిక స్థితి మీద ప్రత్యేకమైన శ్రద్ధ వహించరు. **మీ బిడ్డల ఆధ్యాత్మిక స్థితిపట్ల శ్రద్ధ వహించడం దేవుని చిత్తమైయున్నది.**


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

**(14వ పేజీ తరువాయి...)**

18. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్య మను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి (ఎఫెసీ.6:17).

## ముగించే ముందు మూడు మాటలు

"పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకం చేసికొనవలెనను విషయ మును మీకు జ్ఞాపకము చేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" (2పేతురు 3:2).

"ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా "–ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండ చేయును" (ప్రకటన 22:18,19).

ప్రియ పాఠకులారా! బైబిలు యొక్క ప్రాముఖ్యతను గుర్తెరిగి, మన జీవితాలకు మార్గదర్శియైన బైబిలును క్రమము తప్పకుండా ప్రతిరోజూ చదవాలి. అంత్యదినము లలో ఉన్నాము "సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు" (ప్రకటన 1:3) అని వ్రాయబడిన ప్రకారము ఆయన మేఘారూఢుడై మధ్యాకాశమునకు దిగివచ్చినప్పుడు ఎత్త బడిన వారిలో మనము ఉందుము గాక! ఆమేన్.

## గమనిక

క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.


## సండేస్కూల్ బుక్స్

సండేస్కూల్ యాక్టివిటి బుక్-1
సండేస్కూల్ యాక్టివిటి బుక్-2
సండేస్కూల్ యాక్టివిటి బుక్-3
సండేస్కూల్ యాక్టివిటీ బుక్-4
సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-1
సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-2
సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-3
సండేస్కూల్ కలరింగ్ బుక్-1
సండేస్కూల్ కలరింగ్ బుక్-2
సండేస్కూల్ కలరింగ్ బుక్-3
సండేస్కూల్ కలరింగ్ బుక్-4
విధేయత - బైబిల్ యాక్టివిటి బుక్
భయభక్తులు - బైబిల్ యాక్టివిటి బుక్
ఆదాము - బైబిల్ యాక్టివిటి బుక్
నోవహు - బైబిల్ యాక్టివిటి బుక్
అబ్రాహాము - బైబిల్ యాక్టివిటి బుక్
మోషే - బైబిల్ యాక్టివిటి బుక్
దావీదు - బైబిల్ యాక్టివిటి బుక్
క్రిస్మస్ బహుమానం యాక్టివిటి బుక్
క్రిస్మస్ స్టోరి కలరింగ్ బుక్
బిగినర్స్ యాక్టివిటి బుక్ (ఒ.టి.)
బిగినర్స్ యాక్టివిటి బుక్ (యన్.టి.)
సండేస్కూల్ సాంగ్స్ బుక్
సండేస్కూల్ టీచర్స్ గైడ్
సంఘకాపరి-సండేస్కూల్
సండేస్కూల్ డైరి
సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-1
సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-2
సండేస్కూల్ మోరల్ స్టోరీస్ బుక్-3
52 బైబిల్ స్టోరీస్
సండేస్కూల్ స్కిట్స్-1
సండేస్కూల్ మెమోరి వర్సెస్ బుక్-1
సండేస్కూల్ మెమోరి వర్సెస్ బుక్-2
మార్గము - వి.బి.యస్. వర్క్‌బుక్
బైబిల్ బాలలు-వి.బి.యస్. వర్క్‌బుక్
ఆత్మఫలము - వి.బి.యస్. వర్క్‌బుక్
ధన్యతలు - వి.బి.యస్. వర్క్‌బుక్
పది ఆజ్ఞలు - వి.బి.యస్. వర్క్‌బుక్
మార్గము-బిగినర్స్-వి.బి.యస్ వర్క్‌బుక్
మార్గము-ప్రైమరి-వి.బి.యస్ వర్క్‌బుక్
మార్గము-జూనియర్స్-వి.బి.యస్ వర్క్‌బుక్
మార్గము-సీనియర్స్-వి.బి.యస్ వర్క్‌బుక్
మార్గము-టీచర్స్ మాన్యువల్

స్త్రీల విభాగం

# నా కుటుంబము

**భార్య, భర్త, పిల్లలు కలిసి ఒకే చోట ఉంటే దానిని కుటుంబము అంటారు. పిల్లలు ఉన్నా లేకపోయినా భార్యా భర్తలు కలిసి జీవిస్తున్నా కుటుంబమనే అంటారు. కుటుంబ వ్యవస్థ అనేది దేవుని ప్రణాళికలో భాగమే. కుటుంబ వ్యవస్థలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుంది.**

---

క్రైస్తవ మత బోధలు తెలియని రోజులలో పౌలుగారు ఫిలిప్పి పట్టణంలో ప్రార్ధనా కూటము నడిపించాడు. చాలా మంది స్త్రీలు అక్కడకి వచ్చి కూర్చున్నారు. అయితే వారిలో ఒక స్త్రీ మాత్రం తన కుటుంబమంతటితో వచ్చి కూర్చున్నది. అందువలన ప్రభువు ఆమె హృదయాన్ని తెరిచాడు.

కనుక యూరప్‌లో క్రీస్తును అంగీకరించిన మొదటి కుటుంబము లూదియా (లిడియా) కుటుంబము, ప్రార్ధనా కూటమునకు హాజరయిన కుటుంబీకురాలు తన కుటుంబాన్ని రక్షించుకున్నది. తన ఇంటికి దైవదాసులను తీసుకొని వెళ్ళింది. ఆ ఊరిలోనే ఒకాయన భూకంపము వచ్చిన రాత్రి పౌలును, సీలను తన ఇంటికి తీసుకొనివెళ్ళి తన కుటుంబం లోని వారందరికి వాక్యము చెప్పించాడు. దాని ద్వారా ఒక్క రాత్రిలోనే తన కుటుంబములోని వారందరికి బాప్తిస్మ భాగ్యము కలిగింది. ఇక ఆ రోజు నుండి ఆ ఇల్లు ఒక పరలోకముగా మారియుండాలి గదా! ఆ చెరసాల అధికారి తను రక్షణ పొందిన రాత్రే తన వారి రక్షణ విషయమై ఆలోచించాడు చేసి సాధించాడు.

సృష్టికర్తయైన దేవుడు మహోన్నతమైన దేవుడు కూడా ఒక స్వంత కుటుంబము కోరుకున్నాడు. చూడండీ ఆయనకు ఒక అద్వితీయ కుమారుడు ఉన్నాడు. ఇప్పుడు ఆ కొడుకు ఒక పెండ్లికుమారుడు అవ్వాలని ఆయన ఆశ. అందుకై పెండ్లి కుమారుని పెండ్లికుమార్తెను సంపాదించు కొమ్మని పంపించాడు. ఆ కుమారుడు తన స్వరక్తమిచ్చి పెండ్లి కుమార్తెను సంపాదించుకున్నాడు. కాబట్టి మన ఈ చిన్న జీవితంలో దేవుని వలన మనకివ్వబడిన ఈచిన్న కుటుంబాన్ని గూర్చి గొప్పగా ఆలోచించి, ప్రార్థించి దేవుని సహాయంతో కుటుంబ జీవితంలోని పూర్తి మాధుర్యాన్ని ఏ వయస్సులో ఆ వయస్సు అందించే సంతోషాన్ని సంపూర్తిగా అనుభవించుదము గాక!

యేసుప్రభువు గెరాసేనుల దేశములో 'సేన' అనే దయ్యములు పట్టిన వ్యక్తిని స్వస్థపరచి, ఆయన దోనె ఎక్కినప్పుడు దయ్యములు పట్టినవాడు ఆయనయొద్ద తనను ఉండనిమ్మని ఆయనను బతిమాలుకొనెను గాని ఆయన వానికి సెల వియ్యక నీవు నీ యింటివారి యొద్దకు వెళ్ళి ప్రభువు నీ యందు కనికరపడి నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పుమనెను.

యింటి యజమాని యొక్కసాక్ష్యము తనయింటిలో ఎంత బలమైనదై యుంటుందో ఆ కుటుంబము అంతగా దేవునిలో నడుస్తుంది. సేన దయ్యములు పట్టిన వ్యక్తి యేసు తనకు చేసిన కార్యాలు బహిరంగంగా ప్రజలకు తెలియజేయటం అవసరమే కాని ముందుగా తన కుటుంబమును యేసు నందలి విశ్వాసములో నడిపించటము అవసరమైయున్నది.

వ్యక్తికంటె ఆ వ్యక్తి యొక్క కుటుంబమును దేవుడు చూస్తున్నాడని మనకు అర్థము అవుతుంది. ఒక వ్యక్తి యొక్క శరీరస్థితి అతని యొక్క ఆత్మీయస్థితిని బట్టి యుంటుంది. అతని ఆత్మీయస్థితికి పునాది అతని కుటుంబమైయున్నది.


పిచ్చిపట్టినవారికి, ఆత్మహత్యలకు పాల్పడిన వారికి ఆ స్థితికి కారణం వారి కుటుంబ పరిస్థితియైయుంటుంది. కనుక ప్రభువు సేన అనే దయ్యముల నుండి విముక్తుడైన వానిని తన యింటికి వెళ్ళి యేసునిగూర్చి సాక్ష్యమివ్వమని చెప్పాడు.ఏ కుటుంబంలో యేసును గూర్చిన మాటలు వినబడు తుంటాయో అక్కడ కుటుంబ శాంతి ఉంటుంది. నేను చెప్పేది యేసును గూర్చిన మాటలు. అంటే టీ.వి ప్రసంగాలు కాదు, అవి కూడా అవసరమే! కాని కుటుంబ సభ్యులలో యేసును గూర్చిన చర్చ ఎంతో అవసరమై యున్నది.

**(సశేషం)**

## ఈ నెల ప్రశ్న - ఆగష్టు-2026

**ఈ గ్రంథములోని ప్రవక్తిని పేరు ఏమిటి?**

(నెహెమ్యా)




మీ జవాబు (రెఫరెన్సుతో సహా) ఈ నెల 15వ తేదీలోపు 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా మాత్రమే పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో **'లక్కిడిప్'** ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.250/-లు విలువ చేసే **'అపొస్తలుడు'** అనే పుస్తకం బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం కేవలం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు (చందాదారుల పట్టికలో పేరు ఉన్నవారు) ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 15వ తేది లోపు చందా చెల్లించేవారు కూడా పాల్గొనవచ్చును. ఈ క్రింది బాక్సులో జవాబు, మీ పేరు, బుక్ సీరియల్ నంబరు వేసి ఫోటో తీసి వాట్సాప్ ద్వారా పంపించాలి. పేరు, సీరియల్ నంబరు లేకపోతే వారి పేరు లక్కిడిప్‌లో చేర్చబడదు.

జవాబు.........................................................

పేరు...........................................................

గ్రామము................బుక్ సీరియల్ నంబరు...........

**జూలై-2026 ప్రశ్న జవాబు :**

**అర్తహషస్త (ఎజ్రా 7:1)**

(జవాబు మరియు రెఫరెన్సు తప్పని సరిగా వ్రాయాలి)

**జవాబులు పంపినవారు :**

1. టి. క్రిస్టియానమ్మ- నందికొట్కూరు, 2. బి. నెహెమ్యా -చిన్నగంజాం, 3. బి. సరోజిని-గుంతకల్లు, 4. ఆర్. జయమ్మలాబాను-గుంతకల్లు, 5. కె.ఉదయకుమారి -కాకుమాను, 6. సి.హెచ్. దయరాజు -రామానుజపురం, 7. యం. స్వయంప్రభ- చిలకలూరిపేట, 8. కె. మార్టిన్ మధుచరణ్-పులివెందుల.

### చందాదారుల వివరములు

| | | |
|---|---|---|
| **డా॥ సిహెచ్‌కె. సుష్మప్రశాంత్, నెల్లూరు** | **(08-07-26)** | **15000** |
| **పి.వి.కెరోలిన్, గుంటూరు** | **(12-12-25)** | **10000** |
| ఈ.సి.సుగుణమ్మ, పులివెందుల | (26-12-25) | 5000 |
| యు. అనిత, సిరివెళ్ళ | (09-12-25) | 5000 |
| డా॥ బి. ప్రజ్వలిత్ రూబేన్, హన్మకొండ | (12-10-24) | 5000 |
| రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి | (15-01-24) | 5000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (21-06-24) | 5000 |
| మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా | (29-11-22) | 5000 |
| డా॥ క్రిస్టియన్ సిరప్ప, అనంతపూర్ | (23-01-26) | 3000 |
| బి. ప్రభువరకుమార్, రామన్నపేట | (24-06-25) | 3000 |
| కె. రజిని, నరసరావుపేట | (15-06-25) | 3000 |
| బి. రవికుమార్, హైదరాబాద్ | (26-11-25) | 2000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (22-08-25) | 2000 |
| పి. జయదేవి, గుంటూరు | (03-07-25) | 2000 |
| వై. సంధ్యారాణి, ఒంగోలు | (04-01-25) | 2000 |
| ఆర్.ఆర్.కె.పీటర్, విశాఖపట్నం | (07-07-26) | 1000 |
| శ్రీమతి రూతు హోసన్న, కావలి | (19-04-26) | 1000 |
| కొడవటికంటి అశోక్‌కుమార్, ఒంగోలు | (09-08-25) | 1000 |
| రావెల ప్రసాదరావు, గుంతకల్లు | (27-03-25) | 1000 |
| జి. కమలాకర్, ఒంగోలు | (03-03-25) | 1000 |
| జి.మాణిక్యమ్మ, అనంతపురం | (25-03-24) | 1000 |
| డి. ప్రభావతి, కొడవకల్లు, కృష్ణాజిల్లా | (12-12-25) | 800 |
| వి. కస్తూరిఆగస్టీన్, భీమవరం | (07-05-26) | 600 |
| సి.హెచ్. జయకర్, శ్రీకాళహస్తి | (12-06-26) | 500 |
| కె. కమల్, మంచిర్యాల, తెలంగాణ | (14-05-26) | 500 |
| బి. సరోజిని, గుంతకల్లు | (05-05-26) | 500 |
| టి. కళావతిజాకబ్, ఒంగోలు | (14-04-26) | 500 |
| టి. ప్రేమ్‌చంద్రరావు, ఒంగోలు | (14-04-26) | 500 |
| యస్. గోపి, సుడిగాం, విజయనగరం | (11-04-26) | 500 |
| బి. జయరావు, నెల్లూరు | (10-04-26) | 500 |
| జి. జార్జిథామస్, దుగ్గిరాల | (07-04-26) | 500 |
| బి. నెహెమ్యా, చిన్నగంజాం | (07-01-26) | 500 |
| పి. దేవదానం, గుంటూరు | (17-10-25) | 500 |
| యం. విల్సన్ సామ్యేల్, నెల్లూరు | (08-09-25) | 500 |
| డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల | (04-09-25) | 500 |
| ఆర్. జయమ్మలాబాను, గుంతకల్లు | (16-07-25) | 500 |
| కె. కృపాకర్, విజయవాడ | (13-07-26) | 350 |
| యం. స్వయంప్రభ, చిలకలూరిపేట | (10-06-26) | 350 |
| కె. ఉదయకుమారి-కాకుమాను | (09-06-26) | 350 |
| టి. జోయల్‌రాజు, భీమిలి | (11-03-26) | 350 |
| కె. స్వప్నిక, మార్కాపురం | (20-02-26) | 350 |
| జి. హనోక్, తూర్పుగంగవరం | (12-02-26) | 350 |
| జి. మేరిక్యాథరిన్, ఒంగోలు | (11-02-26) | 350 |
| డి. శామ్యూల్ డేవిడ్, దేవరపల్లి | (04-02-26) | 350 |
| డి. నాగేశ్వరరావు, సంతరావూరు | (31-01-26) | 350 |
| కె. ప్రభాకర్, వెంకటగిరి | (06-01-26) | 350 |
| సిహెచ్. దయరాజు, రామానుజపురం | (05-11-25) | 350 |
| కె. మార్టిన్‌మధుచరణ్, పులివెందుల | (18-10-25) | 350 |
| టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు | (08-09-25) | 350 |
| పి. స్వప్న, పాల్వంచ | (09-08-25) | 350 |
| మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ | (06-08-25) | 350 |

చిన్నపిల్లల పేజి

# రక్షణ

"బూమ్!" డైనమైట్ చాలా పెద్దదిగా ఉంది మరియు పేలుడు బలంగా ఉంది. ఫలితంగా విలియంకు చాలా చేపలు లభిస్తున్నాయి. ఇలా చేపలు పట్టడం చట్టానికి విరుద్ధమని అతనికి తెలుసు, కానీ అతను గ్రామానికి చాలా దూరంలో ఉన్న చిన్న కొలనులో చేపలు పడుతున్నాడు. ఆ చెరువు గ్రామానికి చాలాదూరంగాను ప్రక్కనేవున్న అడవికి సమీపంలో ఉన్నందున ఎవరూ ఆ కొలను దరిదాపుల్లోకి రారు. కాబట్టి తాను ఏమి చేస్తున్నాడో ఎవరికీ తెలిసే అవకాశం లేదు. డైనమైట్‌తో చేపలు పట్టడం గురించి ఎవరూ కనిపెట్టలేరు అనుకున్నాడు విలియం. ఇది చేపలు పట్టడానికి ఇతర మార్గాల కంటే చాలా సులభం మరియు చాలా వేగంగా ఎక్కువ చేపలు పట్టవచ్చు అనిపించింది విలియంకు.

డైనమైట్‌ను వెలిగించి, అది పేలడానికి దాదాపు సిద్ధంగా ఉన్నంత వరకు వేచి ఉండి, ఆపై దానిని త్వరగా నీళ్ళలోకి విసిరేయాలి. పేలుడు వల్ల నీటి అడుగున చాలా చేపలు గాయపడతాయి. గాయపడినన చేపలే కాక ప్రేలుడు శబ్దానికి భయపడిన చేపలు పైకి తేలుతాయి. ఫలితంగా జాలరులు ఎక్కువ చేపలను పట్టుకొనగలుగుతారు.

డైనమేట్ ఉపయోగించి చేపలు పట్టడం నేరమని తెలిసినా విలియం డైనమేట్ ఉపయోగించి చేపలు పట్టేవాడు. వాటిని అమ్మి వచ్చిన డబ్బులతో తండ్రికి తెలియకుండా తన స్నేహితులతో కలసి సరదాలు షికార్లు చేసేవాడు. స్నేహితులతో కలసి సమయం గడపడం విలియంకు ఎంతో సంతృప్తినిచ్చేది. అయితే వారి సరదాలు, అలవాట్లు లోకాను సారమైనవని తండ్రి గద్దించడంతో విలియం తండ్రికి తెలియకుండా వారితో స్నేహాన్ని కొనసాగించదలచాడు.

విలియం తండ్రి పాల్ సువార్తికుడు. తనతోపాటు విలియంను సువార్త సమావేశాలకు తీసుకువెళ్ళేవాడు. అంటే అతడు దేవుని అద్భుతమైన ప్రేమ గురించి ఎన్నో సార్లు విన్నాడని అర్థం! అతని కుటుంబం సంవత్సరంలో ప్రతి రోజూ ఉదయం కలిసి బైబిలు చదివేవారు.

విలియం క్రైస్తవ కుటుంబంలో పెరిగాడు. ఆదివారం సండేస్కూల్‌కు మరియు అనేక బైబిల్ సమావేశాలకు వెళ్ళాడు. పాపుల కోసమైన దేవుని అద్భుతమైన రక్షణ ప్రణాళిక గురించి అతనికి తరచుగా చెప్పబడింది. యేసుప్రభువు కల్వరి సిలువపై మరణించి, సమాధి చేయబడి, మూడవరోజు తిరిగి లేచాడని అతను చాలాసార్లు విన్నాడు. కానీ పాపక్షమాపణ అనే దేవుని ప్రేమపూర్వక ప్రతిపాదనను విలియం అంగీ కరించలేదు. "ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యం చేసిన యెడల ఏలాగు తప్పించుకుందుము?" (హెబ్రీ. 2:3).

విలియం దేవుని రక్షణను నిర్లక్ష్యం చేశాడు. "నీ బాల్య దినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము" (ప్రసంగి 12:2) అనే వాక్యభాగాన్ని సండేస్కూల్‌లో కంఠత చేశాడు. కానీ తనను సృష్టించిన వ్యక్తిని అతను జ్ఞాపకం చేసుకోలేదు. ఇప్పుడు విలియం డైనమైట్‌తో చేపలు పట్టడం గూర్చి ఆలోచనలతోనే తలమునకలౌతూ దేవుని గురించి ఆలోచిం చడం లేదు. దేవునికి సమయాన్ని ఇవ్వలేక పోతున్నాడు. అయితే ఏదో ఒకరోజు అందరూ దేవుణ్ణి ఎదుర్కొంటారు అనే సత్యాన్ని విలియంకు అర్థమయ్యే రీతిలో దేవుడు తెలియజేయబోతున్నాడు. తన జీవితం పూర్తి భిన్నంగా మారబోతుందని విలియంకు తెలియదు. ఎప్పటిలానే చేపలు పట్టడానికి విలియం డైనమేట్ ఫ్యూజ్‌ని వెలిగించి, ఎర్రటి కాంతి తగ్గే వరకు చూశాడు. మరో కొన్ని సెకన్లు వేచియుండి డైన మేట్‌ను వదిలిపెట్టాడు ... "బూమ్!" విలియం దానిని విసిరే ముందే, అతని చేతిలో ఉండగనే పేలుడు సంభవించింది. విలియం తీవ్రంగా గాయపడ్డాడు. భయంకరమైన నొప్పి అతన్ని కలవరపెట్టింది. భయంతో విలియం పరుగెత్తాడు. అతను ఎక్కడికి వెళ్తున్నాడో చూడలేక మార్గమధ్యలో పడిపోయాడు. కొందరు అతడిని గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లారు.

విలియం ఆసుపత్రిలో ఉన్నప్పుడు తాను ఎంత తీవ్రంగా గాయపడ్డాడో తెలుసుకున్నాడు. ప్రేలుడు కారణంగా విలియం

కుడి చేయి మరియు కుడి కన్ను కోల్పోయాడు. కోలుకోవడానికి నెలల సమయం పట్టింది. అంగవైకల్యం కారణంగా విలియం ఇంతకు ముందులా స్నేహితులను కలవడం కుదరడంలేదు. క్రమక్రమంగా విలియం స్నేహితులు అతనిని దూరం పెట్టసాగారు.

ఇప్పుడు ఒంటరియైన విలియం ఆలోచనలు అతను చాలా కాలంగా నిర్లక్ష్యం చేసిన రక్షకుని వైపు మళ్ళాయి. విలియం తన పాపాలను విడిచిపెట్టి, రక్షింపబడటానికి మరొక అవకాశాన్ని ఇవ్వడానికి దేవుడు తన ప్రాణాలను విడిచిపెట్టాడని తెలుసుకొనుట మాత్రమే కాక అర్థం చేసుకున్నాడు. “ఏలయనగా పాపం వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము” (రోమా. 6:23).

చూశారా పిల్లలూ! మనందరం దేవునికి వ్యతిరేకమైన జీవితాన్ని వదలి ఆయన ప్రేమపూర్వకమైన రక్షణను అంగీకరించాలని దేవుడు ఓపికగా ఎదురు చూస్తున్నాడు.

“కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గుర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరూ మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు” (2 పేతురు 3:9).

దేవుని శిక్ష మన మీద రాకముందే దేవుని ప్రియ కుమారుడైన ప్రభువైన యేసును నమ్మి ఆయన ఉచితంగా ఇచ్చే రక్షణను పొందుకుందాం.

## సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

## బైబిల్ పద వినోదము-19 జవాబులు

### దానియేలు

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బె | ఆ | అ | దా | క | య | రు | నా | షీ | న | మ | ర్మ | ము | లు | ఊ |
| త్తె | స | గ్ని | ని | ల్దీ | దే | ను | అ | ల | ము | ల | ము | గ | కా | ల |
| షా | మ | జ్వా | యే | యు | వ | శా | య | జ | ము | షు | ల | బ్రి | ల | యి |
| జ | అ | ల | లు | లు | దూ | స | ను | ల | ర్యా | వే | కు | యే | అ | క |
| రు | ష్పె | ఆ | బ | మా | త | న | ర్చు | యూ | వా | ర్యా | వ్యా | లు | బె | డై |
| జు | న | రా | జ్ఞ | బు | లు | ము | జ్ఞ | డి | దు | ద | నో | యుం | ద్నె | వి |
| ల | జు | ను | త్రో | రా | లో | సి | న | వే | యు | లు | ము | చు | గో | జ్ఞా |
| గ | ఉ | రు | హి | చు | జ్యు | ను | వి | బొ | చు | మిం | య | ప్రా | ని | ప |
| ర్వ | ది | జ | ద్దె | న్న | వా | ము | వే | క్క | మి | షా | యే | లు | ర్థ | న |
| ము | ర్శ | ద్నె | కె | కు | వే | వి | క | స | కు | ర్యో | అ | ను | డు | న |
| ల | న | క | లు | ము | కు | వి | ము | ము | రు | లు | యే | ఖా | మి | వే |
| కు | ము | బు | ల | న | న్యా | ను | లు | జ్ఞా | స్న | ష | ను | ప్ర | ము | క |
| మే | జ్ఞా | నె | ఘు | జ్ఞా | న | జ్ఞా | న | ము | ల్ష | ద్ర | ను | అ | తి | ను |
| నై | షా | డు | న | త్వ | హా | ను | వా | చు | బె | కు | హిం | గ్ర | రా | మ |
| చె | ర | కు | త | త | యు | లు | న్నా | సిం | హో | ల | గు | హా | డు | దూ |

### జవాబులు పంపినవారు :

1. బి. మోనిక ఏంజెలినా–ఒంగోలు, 2. బి. నెహెమ్యా–చిన్నగంజాం, 3. బి.సరోజిని –గుంతకల్లు, 4. జయమ్మ లాబాను–గుంతకల్లు, 5. రంజిత్‌సింగ్‌రామానుజులు–ఒంగోలు, 6. సి.హెచ్. దయరాజు–రామానుజపురం, 7. యన్. సురేంద్రబాబు–మంగళగిరి, 8. కె. ఉదయ కుమారి –కాకుమాను, 9. యం. స్వయంప్రభ– చిలకలూరిపేట, 10. టి. క్రిస్టియానమ్మ–నందికొట్కూరు, 11. కె. మార్టిన్ మధుచరణ్–పులివెందుల. 12. ప్రభుకుమార్– ఒంగోలు.


## కొడవటికంటి రచనలు

**అపొస్తలుడు** రూ. 250/–
(అపొస్తలుడైన పౌలు కథ – నవల)

**జప్నత్పనేహు** (యోసేపు కథ – నవల) రూ. 250/–

**నా చిత్తానుసారుడు** రూ. 250/–
(దావీదు కథ – నవల)

**గోత్రకర్త** (యాకోబు కథ–నవల) రూ. 250/–

**నా స్నేహితుడు** రూ. 250/–
(అబ్రాహాము కథ–నవల)

**మిక్కిలి సాత్వికుడు** రూ. 150/–
(మోషే కథ – నవల)

# బైబిల్ పద వినోదం - 20

## చిన్న ప్రవక్తలు

ఈ క్రింది పదాలను ప్రక్కనున్న అక్షరాలలో వెదకండి. పదాలు అడ్డంగా, నిలువుగా, క్రాస్‌గా ఉండవచ్చు, కానీ పదాలు ఒకదాని మీదగా ఇంకొకటి గుర్తించ కూడదు. గుర్తించిన క్రింది పదమును (✓) టిక్ పెట్టండి. మిగిలిన అక్షరాలను ఎడమ నుండి కుడికి, కుడి నుండి ఎడమకు సమకూర్చి వచ్చిన వాక్యమును క్రింద బాక్స్‌లో వ్రాయండి.

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | నా | బె | ర | క్యా | లు | యే | తూ | పె | జ | లా | కీ | షు | ను | యో |
| మి | కి | షు | ర్షీ | త | టి | న్న | గి | బి | యా | నె | క | ఇ | నా | లు |
| త్త | ని | లో | సి | రు | బో | తా | గ్గ | షీ | నొం | మా | హో | రూ | లో | ము |
| యి | ము | అ | యే | శ్రా | ఇ | ము | కూ | డు | ప్పు | అ | వె | రు | ద | ల |
| లీ | త్స్య | మ్మి | శ్ర | యు | హూ | ల | మ | రీ | ధ్య | నె | హో | ను | న్న | గా |
| యు | మ | ని | మ | న | య | నే | యే | నే | నీ | బ | ను | షే | డ | వా |
| ను | దు | బీ | ర్త | నే | నే | బె | మీ | మీ | దే | లా | వు | డ | య | నై |
| మా | ర్మా | రం | ని | క | న | వా | కా | హో | న్యా | ధ్యు | యె | తు | న | ము |
| తే | ర్గ | స | యు | నే | య | ను | త | ప్ప | ఫ | డు | వే | ఫా | రు | స |
| లే | త | ను | ఆ | డు | క | ల | ఆ | డొ | జె | వు | ఓ | ను | దే | వా |
| ఆ | డ | యొ | ని | వె | యు | మీ | కో | రు | తె | హ | లి | బ | సి | ప |
| మో | ప్పే | జ | నా | రు | ను | ను | రు | ము | దీ | దు | బ | కొం | ద్యా | ఉ |
| సు | ను | లు | లు | ఇ | క | వె | నె | య | ను | ర్యా | న్న | క్కూ | డు | యి |
| మ | లా | కీ | నొం | వే | గ్గ | తా | సి | న్యా | లు | బొ | క | ను | కు | గ్గ |
| సొ | ర | చె | ట్టు | ద | యో | బె | క | అ | యు | దు | స్రా | జె | రు | హ |

పేరు..........................గ్రామము..........................

అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు..........................

**'బైబిలు పద వినోదము-20'** పూర్తి చేసిన తర్వాత పేరు, ఊరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న బుక్ సీరియల్ నంబరు వ్రాసి ఈ పేజీని ఫోటో తీసి 9440217726 నంబరుకి వాట్సాప్ ద్వారా పంపగలరు లేదా ఈ పేజీని జెరాక్స్ తీసి **15వ తేదీలోగా** మా అడ్రసుకు పంపగలరు. సీరియల్ నంబరు వేయకపోతే వారి పేరు ప్రచురింపబడదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| యోనా | మీకా | శ్రమ | బొస్రా | యొప్పే | కూషీ |
| హోషేయ | యోవేలు | మలాకీ | ఆమోసు | ఓబద్యా | నహూము |
| జెఫన్యా | హగ్గయి | జెకర్యా | బెయేరీ | లోఅమ్మీ | ఆకోరు |
| తాబోరు | గిబియా | ఆవెను | గాలము | తేమాను | నీనెవె |
| తర్షీషు | తుఫాను | మత్స్యము | లాకీషు | దీనులు | సరంబీ |
| బెరక్యా | హబక్కూకు | లోరూహామా | బెతావెను | పెతూయేలు | అమిత్తయి |
| సొరచెట్టు | లయకర్త | దుర్మార్గత | బలాఢ్యుడు | అన్యాయము | ఉపవాసము |

**పై పదాలను గుర్తించిన తర్వాత మిగిలిన అక్షరాలను సమకూర్చి, వచ్చిన వాక్యమును ఇక్కడ వ్రాయండి.**

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

(యోవేలు 2:26,27)